
ఈనాడు
విశాఖపట్నం
సిటీ | గురువారం 17 ఆగస్టు 2017 | 16 పేజీలు



తోడు దొంగలు

- పెంట్‌హౌస్‌లో ట్యాంపరింగ్
- అదే గణేశ్వరరావు అడ్డా
- అతనికి సహకరించిన డ్రైవరు చంద్రశేఖర్
- అరెస్టు చేసిన సిట్

ఈనాడు, విశాఖపట్నం

నగర పరిధిలో భూ అక్రమాల కేసుల దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు ... సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావు కారు డ్రైవరుగా వ్యవహరిస్తున్న దామోదర చంద్రశేఖర్‌ను బుధవారం అరెస్టు చేశారు. ఇతని ద్వారా మరికొన్ని కీలక విషయాలను రాబట్టారు. నగరంలోని శ్రీనగర్ ప్రాంతంలో ఉన్న సువర్ణా రెసిడెన్సీ పైభాగంలో ఉన్న పెంట్‌హౌస్‌ను గణేశ్వరరావు తన అడ్డాగా మార్చుకుని అక్రమ భూ వ్యవహారాల్ని నడిపించినట్లు తేలింది. అదే అపార్ట్‌మెంట్లో ఆయనకు ఓ ఫ్లాట్ ఉన్న విషయం తెలిసిందే. కొంతమంది తహసిల్దార్లతో కుమ్మక్కైన ఆయన 1బి రిజిస్టర్లను తన ఇంటికే తెచ్చుకునేవాడు. వాటిని ఆ పెంట్‌హౌస్‌లో కూర్చొని ట్యాంపరింగ్ చేసినట్టు దర్యాప్తులో వెల్లడైంది. 1బి రిజిస్టర్లలో వివరాలను దామోదర చంద్రశేఖర్ రాసేవాడు. ఇతను ఇలా సుమారు 22 మంది పేర్లను ఎంట్రీ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు.

చంద్రశేఖర్ నగరంలోని దండుబజార్ ప్రాంతానికి చెందినవాడు. సుమారు పదేళ్ల కిందట ...మిగతా 10లో

భూ సంతర్పణ!

16 ఎకరాలు...

కొమ్మాది, మధురవాడల్లో ఉన్న ఆ ప్రభుత్వ భూమి విలువ హీనపక్షం రూ. 160 కోట్లు..

తన కుమారుడి స్నేహితురాలి తల్లిదండ్రుల పేరు మీద పత్రాలను మార్చేశాడు సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్ జీఎల్ గణేశ్వరరావు.

ప్రభుత్వ భూములను తన ఇష్టానుసారం ఎలా రాసిచ్చేశాడో తెలుసుకుంటున్న సిట్ అధికారులకు మతి పోతోంది. దర్యాప్తులోతుల్లోకి వెళ్లే కొద్దీ ఎన్నెన్నో నిజాలు బయటకొస్తున్నాయి.

కుమారుడి స్నేహితురాలి తల్లిదండ్రులకు 16 ఎకరాలు

విలువ రూ. 160 కోట్లు

ఇదీ గణేశ్వరుడి లీల

ఈనాడు, విశాఖపట్నం

నగర పరిధిలోని 1బి రిజిస్టర్లలో కొత్తగా చేరిన పేర్లపై సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నపుడు భార్యాభర్తల పేర్లను గుర్తించారు. వీరెవరు? వీరి పేర్లు 1బి ...మిగతా 10లో

వార్డులు... 81

ఉత్తర్వులు జారీ | **ఐదు పంచాయతీలకు మినహాయింపు**

న్యూస్‌టుడే, కార్పొరేషన్

మహా విశాఖ నగర పాలక సంస్థలోని వార్డులను 72 నుంచి 81కి పెంచుతూ బుధవారం పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా జీవీఎంసీ ఎన్నికల నిర్వహణకు ఓ అడుగు ముందుకు వేసినట్లయింది. ఈ వార్డుల జాబితాలో కాపులుప్పాడ, చేపలుప్పాడ, జేవీ అగ్రహారం, నిడిగట్టు, నగరపాలెం పంచాయతీలను మినహాయించింది. వీటికి ప్రస్తుతం పంచాయతీ పాలకవర్గాలున్నాయి. వీటిని జీవీఎంసీ పరిధి నుంచి పూర్తిగా మినహాయించినట్టేనని చెబుతున్నారు.. అనకాపల్లి, భీమిలి పురపాలకసంఘాలు, మరో అయిదు పంచాయతీలను విలీనం చేస్తున్నట్టు ...మిగతా 10లో



ఉత్తర్వుల్లోని ముఖ్యాంశాలు...

- నిబంధనల ప్రకారం మొదటి 10 లక్షల జనాభాతో 63 వార్డులను విభజించాలి.
- మిగిలిన 8,81,686 జనాభాకు 18 వార్డులను కేటాయించాలి. (50 వేల జనాభాకు వార్డు చొప్పున).
- మొత్తం 81 వార్డులతో మహా విశాఖ నగరపాలక సంస్థను ఏర్పాటు చేశారు.

జీవీఎంసీలో విలీనమైనవి...

అనకాపల్లి పురపాలక సంఘం
86,612 జనాభా

భీమునిపట్నం పురపాలకసంఘం
54,865 జనాభా

అయిదు పంచాయతీలు...: సలాపువానిపాలెం, రాజుపాలెం, తాడి, వల్లూరు, కొప్పాక
9,889 వీటి జనాభా

2011 జనాభా లెక్కల ప్రకారం
17,30,320 జీవీఎంసీ జనాభా

విలీనం అనంతరం
18,81,686 జనాభా

విలీనం నుంచి మినహాయింపు పొందిన పంచాయతీలు: కాపులుప్పాడ, చేపలుప్పాడ, జేవీ అగ్రహారం, నిడిగట్టు, నగరపాలెం.

నగర శివారు ప్రాంత వాసులకు విశాఖ అర్బన్ తహసిల్దార్ కార్యాలయమే దిక్కు. పౌరపత్రాలు, రెవెన్యూపరమైన కార్యకలాపాలకు అక్కడికి వెళ్లాల్సిందే. పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త మండలాల్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను 2008లోనే ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. అప్పటికే నగరంలో జనసాంద్రత విపరీతంగా పెరగడం, ఉన్న ఒక్క అర్బన్ కార్యాలయంపైనే ఒత్తిడి పెరగడంతో... ఎలాగైనా కొత్త మండలాల ఏర్పాటు తప్పనిసరని ప్రభుత్వం భావించింది. ప్రస్తుతం ఆ దిశగా అడుగులు పడుతున్నాయి.


ములగాడ తహసిల్దార్ కార్యాలయం

ఆమోదముస్తే... ఆనందమే..!

✦ కొత్త మండలాల ఏర్పాటుకు కసరత్తు పూర్తి

✦ దస్త్రాలకు ఆర్థికశాఖ అనుమతే తరువాయి..

న్యూస్‌టుడే – సింధియా

విశాఖపట్నం నగరంగా మారినప్పటి నుంచి సీతమ్మధారలోని తహసీల్దార్ (మండల) కార్యాలయం ఒక్కటే పౌరులకు సేవా పత్రాలను జారీ చేస్తోంది. దక్షిణ నియోజకవర్గంలోని పాతనగరం, పశ్చిమ నియోజకవర్గంలోని జింక్‌గేటు, గోపాలపట్నం పరిసరాలకు, తూర్పు నియోజకవర్గంలోని ఎంవీపీకాలనీ మీదుగా దీని పరిధి విస్తరించి ఉంది. నివాస, ఆదాయ, కుల ధ్రువీకరణలతో పాటు లీగల్‌హయర్, ఎన్‌వోసీ వంటి పత్రాలను ఈ కార్యాలయం నుంచే పొందాలి. సిబ్బంది పని భారం పెరగడంతో పాటు సామాన్య ప్రజలకు సకాలంలో సేవలందడం లేదు. దీనికితోడు వివిధ పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వశాఖల అధికారులు తరచూ విశాఖను సందర్శిస్తున్నారు. ప్రభుత్వ అతిథి గృహం కూడా నగరంలోనే ఉండటంతో వారందరికీ ప్రొటోకాల్ విధులను అర్బన్ కార్యాలయం సిబ్బందే పర్యవేక్షణ జరపాల్సి ఉంటుంది. దీంతో సేవలకు తరచూ అంతరాయం ఏర్పడుతోందని వినియోగదారులు లబోదిబోమంటున్నారు.

✦ టర్నర్‌చౌల్ట్రీ వద్ద, జింక్ సమీపంలోని ములగాడ కాలనీలో వేర్వేరుగా సీతమ్మధార అర్బన్ కార్యాలయానికి అనుబంధ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రస్తుతం వీఆర్వోలు విధులు నిర్వహిస్తున్నారు. దీనివల్ల అర్బన్ కార్యాలయంపై కాస్త ఒత్తిడి తగ్గింది. ఈ నూతన కార్యాలయాల్లో ఆర్‌ఐ స్థాయి అధికారిగాని, డిప్యూటీ ఎమ్మార్వోగాని, సర్వేయర్‌గాని లేకపోవడంతో స్థానిక వీఆర్వోపై మరింత ఒత్తిడి పెరుగుతోంది.

త్వరలో పూర్తిస్థాయి అధికారాలతో...

పెరుగుతున్న జనసాంద్రత వల్ల అర్బన్ పరిధిలోని గోపాలపట్నం, మహారాణిపేట, ములగాడకాలనీ, సీతమ్మధారల్లో కొత్త మండలాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం ముమ్మరంగా కసరత్తు సాగిస్తోంది. కొత్త కార్యాలయాల ప్రతిపాదన రెవెన్యూ, ఆర్థికశాఖల అనుమతితో ముడిపడి ఉంది.


కొండవాలులో నివాసిత ప్రాంతాలు

ఆర్థికశాఖ ఆమోదం పొందితే..



నగరంలో జనాభా గణనీయంగా పెరుగుతోంది. పౌరసేవలకు డిమాండ్ పెరుగుతుంది. సకాలంలో ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడానికి అర్బన్ కార్యాలయ సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. పశ్చిమ నియోజకవర్గంలోని ములగాడ తహసిల్దార్ కార్యాలయంతో పాటు గోపాలపట్నంలోనూ కొత్త కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అర్బన్ కార్యాలయం పరిధిలోని ప్రాంతాలను మొత్తం నాలుగు మండలాలకు సర్దుబాటు చేయాల్సి ఉంటుంది.

– పి.గణబాబు, పశ్చిమ ఎమ్మెల్యే

త్వరితగతిన ఏర్పాటు చేయాలి



ములగాడ తహసిల్దార్ కార్యాలయానికి పూర్తిస్థాయి మెజిస్టీరియల్ అధికారాలు సంక్రమిస్తే బాగుంటుంది. పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలకు రెవెన్యూ సంబంధమైన అన్ని వివరాలు అందుబాటులోకి వస్తాయి. ధ్రువీకరణ పత్రాలు జారీ కూడా పేదవర్గాలకు చేరువవుతాయి. త్వరితగతిన కొత్త మండలాల ఏర్పాటును సాకారం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి.

– శ్రీనివాసరాజు, శ్రీరాంనగర్

అంతరాయం లేకుండా సేవలు



విశాఖ పశ్చిమంలోని ములగాడ తహసీల్దార్ కార్యాలయం పరిధిలో 1.83 లక్షల జనాభా ఉంది. నిత్యం కార్యాలయంలో సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ భూ ఆక్రమణల నిరోధం, ఇళ్ల పట్టాల జారీ, ఇతర ధ్రువీకరణ పత్రాల జారీలో ఎలాంటి అంతరాయం లేకుండా సేవలను అందిస్తున్నాం. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలో పలు ఆక్రమణలను స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశాం. పూర్తిస్థాయి సిబ్బంది అందుబాటులో ఉంటే మరిన్ని మెరుగైన సేవలను ప్రజలకు అందించవచ్చు. – కె.సంజీవకుమార్, వీఆర్వో

ప్రభుత్వం జాప్యం చేయకూడదు



గత ప్రభుత్వం హయాంలోనే కొత్త మండల కార్యాలయాలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ములగాడ కార్యాలయానికి ఒక్క ఎమ్మార్వోను కూడా నియమించలేదు. ఆదాయ, నివాస పత్రాల జారీ వరకు బాగానే ఉన్నా... మిగిలిన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కొత్త మండలాల ఏర్పాటుకు గత నాలుగైదు ఏళ్ల నుంచి ప్రభుత్వం మూడు పర్యాయాలు జీవోలను జారీ చేసినా... ఇంత వరకు వాటిని అమలు చేయలేదు. ఇప్పటికైనా జాప్యం చేయకుండా... వెంటనే ఏర్పాటు చేయాలి.

– అంగ రాంప్రసాద్, జవహర్‌నగర్

వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో చోరీ

రూ. 3 లక్షలకు పైగా సొత్తుతో నిందితుడి పరారీ

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: పాత నగరంలో బుధవారం చోరీ చోటుచేసుకుంది. తెల్లవారుజామున 4.31 గంటల సమయంలో ఓ దుకాణం తాళాలను పగలగొట్టి నగదు కౌంటర్‌లో ఉన్న రూ. 3 లక్షలకు పైగా నగదును చేజిక్కించుకుని నిందితుడు పరారైపోయాడని బాధితులు వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. .. నగరంలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అఫీషియల్ కాలనీ వైపుగా గల మార్గంలో ఉన్న వరల్డ్ మెడికల్ బుక్ సెంటర్‌లో ఈ చోరీ జరిగింది. ఓ నిందితుడు షటర్‌కి ఉన్న తాళాలను పగులగొట్టి లోపలికి చొరబడ్డాడని పోలీసులు చెబుతున్నారు. క్యాష్ కౌంటర్‌లో రూ. 3 లక్షల పైగా ఉన్న నగదును చోరీ చేశాడన్నారు. ఉదయం 10 గంటలకు దుకాణాన్ని తెరిచిన యజమాని ప్రహ్లాద్ మజుందార్ మాట్లాడుతూ వరుసగా నాలుగు రోజుల పాటు బ్యాంకులకు సెలవు రావడంతో నగదును కౌంటర్‌లోనే వదిలిపెట్టానన్నారు. తెల్లవారుజామున తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడిన నిందితుడు నగదు చోరీ చేసినట్టు సీసీ కెమెరాల్లో కూడా నమోదైందని పేర్కొన్నారు. పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని వివరించారు.


చోరీ చేసిన నగదును షర్టు లోపల దాస్తున్న నిందితుడు


నగదు చోరీ చేస్తుండగా సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యం

చీటీల సొమ్ముతో పరారైన దంపతుల పట్టివేత

స్టేషన్ వద్ద బాధితుల ఆందోళన

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస బాలాజీనగర్‌లో చీటీల వ్యాపారం నిర్వహిస్తూ రూ. 1.90 కోట్ల సొమ్ముతో పరారైన కొరికాన శ్రీదేవి (45), ఆమె భర్త సూర్యప్రకాశ్‌లను భీమిలి పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తగరపువలస, పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 60 మంది బాధితులు పోలీసుస్టేషనుకు చేరుకుని న్యాయం కోసం ఆందోళన చేశారు. తమ సొమ్ము తిరిగివ్వాలంటూ చీటీల నిర్వాహకురాలిని నిలదీశారు. తాము అప్పుల రూపంలో ఇచ్చిన మొత్తాన్ని కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. చీటీల నిర్వాహకులను విజయనగరం ప్రాంతంలో పట్టుకున్నట్లు సీఐ బాలసూర్యారావు తెలిపారు. సుమారు 60 మంది నుంచి రూ. 1. 90 కోట్ల సొమ్మును వసూలు చేసినట్టు బాధితులు ఫిర్యాదు చేశారన్నారు. బాధ్యులపై 420 కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామన్నారు.


పోలీసుల అదుపులో చీటీల నిర్వాహకురాలు


పోలీసుస్టేషనుకు చేరుకున్న బాధితులు

కోలుకున్న కిషోర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మంగళవారం రాత్రి శివాజీపాలెంలో కిషోర్ అనే వ్యక్తిపై హత్యాయత్నం జరిగిన సంగతి విదితమే. కిషోర్ కత్తిపోట్లకు గురికావడంతో కేజీహెచ్‌కు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడిందని పోలీసులు తెలిపారు. రెండు రోజుల్లో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తారని తెలిపారు. అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో నిందితుల ఆచూకీ తెలుసుకోవటం ఆలస్యమవుతుందన్నారు.

తెలియని యువతి ఆచూకీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పాండురంగాపురం ఎదురుగా గల తీరంలో మంగళవారం రాత్రి ఓ యువతి మృతదేహం కొట్టుకురాగా.. ఆమె ఎవరనేది తెలియలేదు. మూడో పట్టణ సి.ఐ బెండి వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్.ఐ సతీష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. కుటుంబ సభ్యుల కోసం 72 గంటలు పాటు ఎదురు చూసి అనాథశవంగా గుర్తించి ప్రేమ సమాజానికి అప్పగిస్తామన్నారు. ప్రమాదవశాత్తా లేక హత్యా, ఆత్మహత్య అన్న అనుమానాలు ఉన్నాయన్నారు. యువతీ ఆచూకీ తెలిసినవారు 2755517, 94407 96011 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల్లో విష బీజాలను ఆదిలోనే తుంచివేయాలి

మరణించిన చిన్నాకు శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే


చిన్నా తల్లిదండ్రులకు నగదును అందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సీతంపేట, న్యూస్‌టుడే: చిన్నతనంలో విద్యార్థుల మధ్య విష బీజాలు నాటుకోరాదని, వాటిని ఆదిలోనే తుంచివేయాలని ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు అన్నారు. ఈ నెల 5న ఎనిమిదో తరగతి విద్యార్థి దాడిలో మరణించిన పదోతరగతి విద్యార్థి చిన్నా సంతాపసభను బుధవారం మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. చిన్నా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తూ సీఎం చంద్రబాబు, మంత్రి గంటా శ్రీనివాసరావులతో మాట్లాడి, చిన్నా తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందేలా చూస్తానన్నారు. అనంతరం చిన్నా కుటుంబానికి ఉపాధ్యాయులు సమకూర్చిన రూ. 40 వేల నగదును ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.కృష్ణ, ఎస్.ఐ.మధుసూదనరావు, విద్యాశాఖాధికారి పాల్గొన్నారు.

'మెనూలో రాజీపడం.. ప్రవేశాలు పెంచడానికి కృషిచేస్తున్నాం.. శాశ్వత భవనాలు నిర్మిస్తాం.. సమీకృత వసతిగృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. పదో తరగతి ఫలితాల్లో మరింత పురోగతి సాధిస్తాం... ఆగస్టు నుంచి ట్యూటర్లను పెడతాం.. వసతిగృహాల్లో పచ్చదనానికి ప్రాధాన్యం ఇస్తున్నా'మంటూ జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి ఎ.ఎస్.ప్రకాశరావు వెల్లడించారు. దీంతో పాటు వసతిగృహాలకు సంబంధించి పలు మార్పులు చేర్పులు.. సౌకర్యాలు.. ఇతర ప్రభుత్వం నిర్ణయాలను 'న్యూస్‌టుడే'తో తెలిపారు.

– న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

ముఖాముఖి



ఎ.ఎస్.ప్రకాశరావు

జిల్లాలో ప్రీమెట్రిక్ వసతిగృహాలు	:	54
బాలురవి	:	39
బాలికలవి	:	15
ప్రభుత్వ భవనాల్లో ఉన్నవి	:	40
ప్రైవేటు భవనాల్లో నడుస్తున్నవి	:	14
వసతిగృహాల్లో బాలికలు	:	2026
బాలురు	:	4298
కొత్తగా చేరిన వారు	:	2500

మెనూ మార్చొద్దు

- నాణ్యత లేకుంటే ఫిర్యాదు చేయొచ్చు
- డిమాండ్‌ను బట్టీ మరో కళాశాల వసతిగృహాలు
- జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి ఎ.ఎస్.ప్రకాశరావు

వసతిగృహాల్లో ప్రవేశాలు పూర్తి



జిల్లా వ్యాప్తంగా ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ వసతిగృహాల్లో ప్రవేశాలను ఇప్పటికే పూర్తిచేశామన్నారు. నగర పరిధిలో కళాశాల విద్యార్థుల వసతిగృహాలకు ఎక్కువ డిమాండ్ ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ గ్రామీణ ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు విశాఖ వచ్చి చదువుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో విశాఖ నగర పరిధిలో ఇప్పటికే 14 వసతిగృహాలు ఉన్నా సరిపోవటంలేదు. అందరికి ప్రవేశాలు కల్పించేందుకు మరొక రెండు కళాశాల విద్యార్థుల వసతిగృహాలను తెరిచేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

మెనూలో రాజీ లేదు..: వసతిగృహ విద్యార్థుల మెనూ అమలు విషయంలో రాజీ పడేది లేదు. మెనూలో ఉన్నది కచ్చితంగా అమలు చేయాలి. ఒకటి రెండు చోట్ల మెనూ అమలుపై ఆరోపణలు వచ్చాయి. వెంటనే వాటిని సరిచేశాం. వసతిగృహాల్లో మెనూ అమలు బాగోలేకపోతే వెంటనే మాకు ఫిర్యాదు చేయవచ్చు.

3 వేల మందికి బయోమెట్రిక్ హాజరు

జిల్లా వ్యాప్తంగా అన్ని వసతిగృహాలకు 112 బయోమెట్రిక్ యంత్రాలను గత ఏడాది అందుబాటులోకి తీసుకువచ్చాం. కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తటంతో ఇది పూర్తిస్థాయిలో అమలు కాలేదు. ప్రత్యామ్నాయంగా 82 ఐరిస్ యంత్రాలను వసతిగృహాల్లో అమర్చాం. చాలావరకు ఐరిస్ యంత్రాల పనితీరు మెరుగుపడింది. ప్రస్తుతం రోజుకు 3వేల మందికి ఐరిస్ ద్వారా ఆధార్ అనుసంధాన హాజరు వేస్తున్నాం. యంత్రాల పనితీరును సాంకేతిక నిపుణులతో ఎప్పటికప్పుడు సరిచేస్తున్నాం. త్వరలోనే పూర్తిస్థాయిలో ఐరిస్/బయోమెట్రిక్ యంత్రాలతో హాజరును అమల్లోకి తీసుకువస్తాం.





విద్యార్థులందరికి ఏకరూప దుస్తుల పంపిణీ

బీసీ ప్రీమెట్రిక్ వసతిగృహాల్లో విద్యార్థులందరికి 2 జతల ఏకరూపదుస్తులు అందజేశాం. రెన్యువల్, ఫ్రెష్ విద్యార్థులందరికి ఇవి అందాయి. రాత పుస్తకాలు, రగ్గులు పంపిణీ చేశాం. ప్రతీ రెండు నెలలకు ఒకసారి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, వారి నుంచి తగిన సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నాం. ప్రతీ నెలా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేస్తున్నాం. వసతిగృహాల సమీపంలోని ఆసుపత్రుల వైద్యులతో కలిసి వైద్యసదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం.





ఆశ్రమ పాఠశాలలుగా సమీకృత వసతిగృహం

సమీకృత వసతిగృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చాలన్నది ప్రభుత్వ నిర్ణయం. ఈ ప్రకారం జిల్లాకు ఒక ఆశ్రమ పాఠశాల రానుంది. భీముని బాలికల సమీకృత వసతిగృహం, వేములపూడి బాలుర సమీకృత వసతిగృహంలో ఏదో ఒకటి మారనుంది. మత్స్యకార విద్యార్థుల కోసం ప్రభుత్వం జిల్లాకు ఒక వసతిగృహం మంజూరు చేసింది. ఈ ఏడాది నుంచి ఇది అమలు చేయాలని ఆదేశించారు. యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్లలో 10 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం దీనికోసం కేటాయించింది. అప్పటి వరకు భీమిలి నియోజకవర్గ పరిధిలోని అన్నవరంలోగల వసతిగృహాన్ని మత్స్యకారుల విద్యార్థుల కోసం తెరిచేందుకు ప్రయత్నిస్తున్నాం.

వసతిగృహాల్లో వనం... మనం...

వసతిగృహాలు నిత్యం పరిశుభ్రంగా, పచ్చదనంగా కనిపించేందుకు ప్రతీ ఆదివారం వసతిగృహంలో స్వచ్ఛభారత్‌ను నిర్వహించి, వసతిగృహాల పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాం. విద్యార్థుల్ని, వసతిగృహ సిబ్బందిని భాగస్వాముల్ని చేస్తున్నాం. వనం... మనం కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నాం. ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్న వసతిగృహాల్లో కూరగాయల సాగును చేపడుతున్నాం. పండించిన కూరగాయలే విద్యార్థులకు వండిపెడుతున్నారు. సాగులో విద్యార్థులు కూడా భాగస్వాములవుతున్నారు.

ట్యూటర్లతో అంశాల వారీగా బోధన

వసతిగృహాల్లో పదో తరగతిలో మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాం. గత రెండేళ్లగా 98 శాతం మేర పదో తరగతిలో ఫలితాలు వచ్చాయి. ఈ విద్యాసంవత్సరంలో అంతకంటే ఎక్కువ ఉత్తీర్ణత సాధించాలన్నిది మా లక్ష్యం. ఆగస్టు నెలలో ట్యూటర్లను నియమిస్తున్నాం. ట్యూటర్‌కు నెలకు రూ.1500 గౌరవ వేతనం చెల్లించాలి.

వసతి గృహాలకు సొంత భవనాలు

విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు వెచ్చించాం. జిల్లావ్యాప్తంగా 29 వసతిగృహాల్లో రూ.39 లక్షలతో మరమ్మతులు చేపట్టాం. మరుగుదొడ్లు, స్నానాల గదులకు తలుపులు, కిటికీలు, నివశించే గదులకు సున్నం వేయటం, గచ్చులు, పైకప్పులు తదితర వాటి మరమ్మతులను ఇంజినీరింగ్ శాఖ సహకారంతో పూర్తిచేసాం. జిల్లావ్యాప్తంగా నాలుగు కళాశాల విద్యార్థుల వసతిగృహాలకు సొంత భవనాలకు నిధులు మంజూరు చేశారు. ముందుగా పెందుర్తి, యలమంచిలిలో రూ.2.50 కోట్లతో శాశ్వత భవనాలను నిర్మిస్తున్నాం.



ఐఐఎం విద్యార్థుల ఫ్లాష్‌మాబ్

బీచ్‌రోడ్‌లో ఫ్లాష్‌మాబ్

బీచ్‌రోడ్(ఏయూ ప్రాంగణం): ఐఐఎం విశాఖ విద్యార్థులు బీచ్‌రోడ్‌లోని వైఎంసీఏ వద్ద బుధవారం ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. దేశభక్తి గేయాలకు లయబద్ధంగా నాట్యం చేస్తూ స్థానికులను అలరించారు. వీరి నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

బలమైన శక్తిగా ఆధునిక మహిళలు

ఉక్కునగరం, న్యూస్‌టుడే: ఆధునిక మహిళలు దేశంలో బలమైన శక్తిగా ఎదుగుతున్నారని, ప్రతి రంగంలో పురుషులతో పోటీ పడుతున్నారని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. విమెన్ ఇన్ పబ్లిక్ సెక్టార్(విప్స్) వ్యవస్థాపక దినం సందర్భంగా బుధవారం ఉక్కునగరంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో మహిళలు పనిలో నిపుణత సాధిస్తూ తమ వృత్తిగత జీవితంపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. ఉక్కు సీఎండీ పి.మధుసూదన్ మాట్లాడుతూ మహిళలు సమాజ మార్పులో కీలక పాత్ర పోషిస్తున్నారని వారి విజయాలతో దేశానికి కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారని ప్రశంసించారు. అనంతరం అంతర్గత పత్రిక 'దిశ'ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పి.సి.మహాపాత్ర, కిశోర్ చంద్ర దాస్, గౌరవ అధ్యక్షుడు ఆర్.వి.రావు, పద్మావతి, ఎన్.భాను, శోభారాణి తదితరులు ప్రసంగించారు.



దిశ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఉక్కు సీఎండీ పి.మధుసూదన్, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ప్రసన్నశ్రీ

ఏయూకు మూడు పరిశోధన ప్రాజెక్టులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఇస్రో, డీఆర్‌డీవోల నుంచి రూ.కోటి విలువైన మూడు ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టులు మంజూరయ్యాయి. వీటికి ఏయూ మెటీరియాలజీ, ఓషనోగ్రఫీ ఆచార్యులు కె.వి.ఎస్.ఆర్.ప్రసాద్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా వ్యవహరించనున్నారు. తీర ప్రాంతంలో రిప్ కరెంటు ముందస్తు అంచనాలు, నాసా, ఇస్రోలు సముద్ర విద్యకు ఉపయోగించే శాటిలైట్ ప్రయోగం, సముద్ర అడుగు భాగంలో ధ్వనులు తదితరాలపై పరిశోధనలకు ఆచార్య ప్రసాద్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా వ్యవహరిస్తారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఏటా ఉపాధ్యాయ దినోత్సవం నాడు నిర్వహించనున్న జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి జి.నాగమణి తెలిపారు. మండల పరిషత్, జిల్లా పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్, ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలల్లో పదేళ్ల సర్వీసు పూర్తిచేసిన ఉపాధ్యాయులు సంబంధిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయంలో 22వ తేదీలోగా దరఖాస్తు చేయాలని సూచించారు. నేరుగా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపించిన వారి దరఖాస్తులు పరిశీలించరన్నారు. దరఖాస్తులు డీఈఓవీఎస్‌పి.నెట్‌లో నుంచి కూడా తీసుకోవచ్చన్నారు. మండల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులు ఈనెల 26వ తేదీలోగా దరఖాస్తులు విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందించాలని సూచించారు.

పెందుర్తి

ఆధునిక పద్ధతులపై అవగాహన

పెందుర్తి, న్యూస్‌టుడే: వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా వ్యయం తగ్గించుకోవచ్చని అనకాపల్లి రైతు శిక్షణ కేంద్రం నిపుణులు సూచించారు. బుధవారం మండలంలోని గవరపాలెం, కరకవానిపాలెం, గుర్రమ్మపాలెం గ్రామాల్లోని రైతులు, రైతుమిత్ర బృందాలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. పరిమితంగా ఎరువుల వినియోగం, ఖర్చు తగ్గించుకోవడానికి పాటించాల్సిన సూత్రాలను వివరించారు. రైతు శిక్షణ కేంద్రం అధికారులు పద్మజ, వసంతకుమారి, ధనలక్ష్మి, బీకే నాయక్, మండల వ్యవసాయ శాఖాధికారిణి ఎం.లీలావతి, పాల్గొన్నారు.

19న ఉచిత వైద్య శిబిరం

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: మండలంలోని రాయవరపువానిపాలెంలో ఆగస్టు 19వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సుజాతనగర్‌లోని అగాపే క్రైస్తవ ప్రార్థనా మందిరం పాస్టర్ కె.కృపాపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఏబీసీ ఆసుపత్రి సహకారంతో గ్రామస్థులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. అలాగే కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు.

నేలవాలి.. తుప్పు పడుతున్నాయ్..!



దేశపాత్రునిపాలెం సామాజిక భవనం సమీపంలో పడిఉన్న హైమాస్టుదీపాల స్తంభం

జీవీఎంసీ 55వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలోని సామాజిక భవనం, కొళ్లపారాల సమీపంలో నివాసాల మధ్య ఏర్పాటు చేసిన హైమాస్టు దీపాల స్తంభాలు తుప్పుపట్టి నిరుపయోగంగా పడిఉన్నాయి. ఇక్కడ విద్యుత్తు వెలుగుల నిమిత్తం 5ఏళ్ల క్రితం జీవీఎంసీ నిధులు రూ. 3లక్షలు వెచ్చించి వీటిని ఏర్పాటు చేశారు. హుద్‌హుద్ తుపాను సమయంలో గాలులకు కోళ్ల పారాల సమీపంలోని హైమాస్టు స్తంభం, 6నెలల క్రితం సామాజిక భవనం సమీపంలోని హైమాస్టు స్తంభం అడుగుభాగం తుప్పుపట్టి కుప్పకూలాయి. అప్పటి నుంచి వీటిని అధికారులు పునరుద్ధరించలేదు. రాత్రిళ్లు విషసర్పాల సంచారంతో భయం దోళన తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి నిరుపయోగంగా పడి ఉన్న హైమాస్టు స్తంభాలను పునరుద్ధరించి వెలుగులు నింపాలని కోరుతున్నారు. - పరవాడ, న్యూస్‌టుడే



కోళ్లపారాల వద్ద..

ఘనంగా గౌతులచ్చన్న జయంతి వేడుకలు

పరవాడ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి దివంగత గౌతు లచ్చన్న 108వ జయంతి వేడుకలను బుధవారం గొర్లెవానిపాలెం గౌతులచ్చన్ననగర్ కూడలిలో నిర్వహించారు. సర్పంచి గొర్లె కనకారావు, సీనియర్ నాయకులు గొర్లె సన్యాసినాయుడు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లచ్చన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు రామప్పుడుతో పాటు సీనియర్ సిటిజన్ సన్యాసినాయుడును సత్కరించారు. లచ్చన్ననగర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోగాడ సన్యాసినాయుడు, ఆర్.వి.నారాయణ, ఆర్.ధనరాజు తదితరులు పాల్గొన్నారు.



గౌతులచ్చన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సబ్బవరం న్యూస్‌టుడే

బస్సులు అరకొర.. గమ్యం చేరేదెలా..!

సబ్బవరం మండలంలో అరకొర బస్సుల కారణంగా విద్యార్థులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సబ్బవరం మండలం వేగంగా విస్తరిస్తోంది. మండల జనాభా 65 వేలు, ఇక్కడ 16 ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయి. జూనియర్ కళాశాలలు 3, డిగ్రీ కళాశాలలు 4, డైట్ కళాశాలలు 5, ఐటీఐలు 2, పాలిటెక్నిక్ కళాశాలలు 2, లా విశ్వవిద్యాలయం ఒకటి ఉంది. మారిటైమ్, పెట్రో వర్సిటీలు, స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాల, ఎంఐటీ రాబోతున్నాయి. ఈ కళాశాలల్లో, పాఠశాలల్లో సుమారు 20వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజూ నగరం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.



వేలాడుతూ వెళ్తున్న విద్యార్థులు

- సాధారణ బస్సులు తగ్గించి మెట్రోలు పెంచారు
- పాస్ ఉన్నా రూ. 10 చెల్లించాల్సిందే
- తీవ్ర అవస్థలు పడుతున్న సబ్బవరం విద్యార్థులు

స్థానిక మండలంలోని విద్యార్థులు ఉన్నత చదువుల కోసం నగరానికి వెళ్లి వస్తున్నారు. వీరి అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపడం లేదు. విశాఖపట్నం నుంచి చోడవరం వైపు వెళ్లే బస్సులు ప్రతి పావు గంటకు ఒక బస్సు నడుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి గంటకు, ఒక్కో సారి రెండు గంటల వరకు బస్సులు రావడం లేదని స్థానికులు చెబుతున్నారు.

✦ విజయనగరం నుంచి అనకాపల్లి, తగరపువలస నుంచి అనకాపల్లికి 20 నిమిషాలకు ఒక బస్సు నడుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. వాస్తవం పరిశీలిస్తే 40 నిమిషాలకు కూడా ఒక బస్సు రావడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. తమ పరిస్థితిని ఆర్టీసీ అధికారులు, నాయకులు పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.

ఈ మార్గాల్లో బస్సులు ఏవీ..

సబ్బవరం మండలంలో ఇప్పటికీ బస్సులు తిరగని గ్రామాలు ఉన్నాయి. సబ్బవరం నుంచి జోడుగుళ్లు, అమృతపురం, పెదగొల్లలపాలెం మీదుగా దువ్వాడకు బస్సులు లేవు. ఈ మార్గంలో బస్సులు నడపాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా బంజరు నుంచి అమ్ములపాలెం, బల్లిపాలెం, నారపాడు, నల్లరేగులపాలెం గ్రామాలకు కూడా బస్సులు లేవు. గతంలో నడిచే టెక్కలిపాలెం, ఎల్లుప్పి బస్సులను నిలుపుదల చేశారు. అధికారులు వీటిని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉన్న బస్సు తీసేశారు



గతంలో సబ్బవరం నుంచి గాజువాక వెళ్లే ప్రయాణికులకు సాయంత్రం 4.30 గంటలకు బస్సు ఉండేది. ఇటీవల దాన్ని రద్దు చేశారు. రాత్రి 7గంటలకు ఒక బస్సు వస్తోంది. సాయంత్రం 5 గంటల నుంచి 7గంటల వరకు బస్సు కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. చదువుకునే సమయం అంతా ఎదురు చూడటానికే సరిపోతోంది. లేదంటే ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది.

– ఎస్.సాయికుమార్, పైడివాడ అగ్రహారం, డిప్లమో

మెట్రోలు పెంచి.. సాధారణ బస్సులు తగ్గించి

సబ్బవరం మండలంలోని విద్యార్థులకు పాస్‌లు ఉన్నా వాటిని వినియోగించుకోవడానికి వీల్లేకుండా పోతోంది. చోడవరానికి నడిపే బస్సుల్లో మూడింట రెండొంతులు మెట్రో ఎక్స్‌ప్రెస్‌లుగా పేరు మార్చేశారు. ఈ బస్సులను ఎక్కితే చేతిలో పాస్ ఉన్నా రూ. 10 వసూలు చేస్తున్నారు. సాధారణ బస్సుల కోసం వేచి ఉంటే అవి ఎప్పుడు వస్తాయో తెలియడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.



బాబోయ్ అనకాపల్లి బస్సు ఎక్కేదెట్టా

పాస్‌ల చెల్లుబాటు దూరం పెంచాలి

సబ్బవరం మండలంలో బస్ పాస్‌లు కేవలం నగరం నుంచి సబ్బవరం వరకు మాత్రమే ఉపయోగ పడుతున్నాయి. గొట్టివాడ, లగిశెట్టిపాలెం, టెక్కలిపాలెం, వంగలి, ఆరిపాక, యాతపాలెం, బంగారమ్మపాలెం వరకు సబ్బవరం మండలం విస్తరించి ఉన్నా విద్యార్థుల బస్ పాస్‌లు ఆయా ప్రాంతాలకు చెల్లుబాటు కావడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్బవరం నుంచి ఆయా ప్రాంతాలకు మళ్లీ టిక్కెట్ కొనాల్సి వస్తోందని చెబుతున్నారు. దీనివల్ల తల్లిదండ్రుల మీద అదనపు భారం పడుతోందని అంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి సబ్బవరం మండలం అంతటికీ బస్ పాస్‌లు వర్తింప చేయాలని కోరుతున్నారు.

సాయంత్రం 5 నుంచి రాత్రి 7.30 వరకు బస్సులేదు



పినగాడి నుంచి దేవరాపల్లికి సాయంత్రం 5 గంటలు దాటితే రాత్రి 7.30గంటల వరకు బస్సులు లేవు. బస్సు కోసం వేచి చూసి కాళ్లు నొప్పులు పడుతున్నాయి. ఆటోలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నాం. ఈ మార్గంలో కనీసం అరగంటకు ఒక బస్సు అయినా నడపాలి.

–బందం కుమార్, గుల్లేపల్లి, డిగ్రీ

67 నెం. సిటీ బస్సు వేళలు మార్చాలి



సిటీ బస్సు నెంబరు 67 బెహరా కళాశాల వద్దకు సాయంత్రం 4.20 గంటలకు వస్తుంది. కళాశాల 4.30గంటలకు వదులుతారు. దీనివల్ల మాకు ప్రయోజనం లేకుండా పోతోంది. మళ్లీ రాత్రి 7గంటల వరకు బస్సులేదు. సాయంత్రం 4.20 గంటకు వచ్చే బస్సును 5గంటలకు నడపడమో లేదా ప్రతి అరగంటకు ఒక బస్సు నడపడమో చేయాలి.

– ఉప్పలపాటి నాగేంద్ర, పైడివాడ

మంత్రి వ్యాఖ్యలు దురదృష్టకరం

పరవాడ, న్యూస్‌టుడే: దళితులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తక్షణమే తొలగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మంత్రి నోరును అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఆయనపై సీఎం చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి ఆయువుండి దళితులు, ఆదివాసీలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోను కృష్ణ అన్నారు. రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. సీఎం స్పందించి ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

త్వరలో బీసీ వసతిగృహ విద్యార్థులకు నూతన భవనం

పెందుర్తి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చొరవతో పెందుర్తిలో రూ. 1.40కోట్ల వ్యయంతో వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహ నిర్మాణం చురుగ్గా సాగుతోందని ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీనారాయణరావు పేర్కొన్నారు. బుధవారం బీసీ సంక్షేమ వసతిగృహ విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తులు, రాత పుస్తకాలు, దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు త్వరలోనే కొత్త భవనంలోకి మారతారన్నారు. ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ

చురుగ్గా వినాయక విగ్రహాల తయారీ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని పెందుర్తి పరిసర ప్రాంతాల్లో విగ్రహాల తయారీ జోరుగా సాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కళాకారులు వివిధ ఆకారాల్లో వినాయక విగ్రహాలను తయారు చేసి అమ్మకానికి సిద్ధం చేశారు. సుజాతనగర్ సమీపంలోని బీఆర్టీఎస్ రహదారి పక్కన బారులు తీరిన విగ్రహాలు ఇలా ఆకట్టుకుంటున్నాయి.

పెందుర్తి

పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: లై (మార్నింగ్ షో, ఫస్ట్ షో), **జయ జానకి నాయక** (మ్యాట్నీ, సికెండ్ షో) స్క్రీన్ 2 : **ఫిదా**

గోపాలపట్నం సినిమాలు

నరసింహ(3డి): **జయ జానకి నాయక**
శ్రీనరసింహ: **నక్షత్రం**
సుకన్య: **నేనే రాజు నేనే మంత్రి**
సౌజన్య: **ఫిదా,** శంకర: **లై**
సత్యం: **గౌతమ్‌నంద,** మౌర్య: **జయ జానకి నాయక**

గాజువాక సినిమాలు

కన్య: **జయజానకి నాయక, శ్రీకన్య:** ఫిదా, **శ్రీకన్య హెవెన్:** దర్శకుడు, లక్ష్మీకాంత్: **నేనేరాజు నేనే మంత్రి,** లక్ష్మి: **నేనే రాజు నేనే మంత్రి,** విశేష్ : **వాసుకి,** మినీ మోహినీ: **వైశాఖం,** మోహినీ (35ఎంఎం): **లై,** మోహినీ (70ఎంఎం) : **జయ జానకి నాయక**

కాలనీల్లో చీకట్లను తొలగించరూ..

వేపగుంట, సబ్బవరం, న్యూస్‌టుడే




✦ 72వ వార్డు శ్రీనివాసనగర్ దరి ఈస్ట్‌పాయింట్‌కాలనీలో 5బి/4 స్తంభానికి ఉన్న వీధి దీపం చాలా రోజులుగా పనిచేయడం లేదు. రాత్రిళ్లు అంధకారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– భావన, శ్రీనివాసనగర్



✦ ముత్యమాంబకాలనీలో 25/ఎ/6/2, 25ఎ/7/2ఎ/2 స్తంభాలకున్న వీధి దీపాలు నెల రోజుల నుంచి వెలగడంలేదు. అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడంలేదు.

–జి.విజయ్, ముత్యమాంబకాలనీ



✦ వేపగుంట జడ్పీ పాఠశాల ఎదురుగా ఉన్న వరలక్ష్మీనగర్‌లో 12ఎ/5 నెంబరు స్తంభానికి వీధి దీపం ఏర్పాటు చేయలేదు. రాత్రిళ్లు చీకట్లు వ్యాపించి రాకపోకలకు అవస్థలు పడుతున్నాం.

సమాధానం: త్వరలో ఈస్ట్‌పాయింట్‌కాలనీ, ముత్యమాంబకాలనీల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. వరలక్ష్మినగర్‌లోని స్తంభాన్ని పరిశీలించి దీపం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

– రాధిక, వీధి దీపాల నిర్వహణ అధికారిణి జోన్–6

నిధులు మంజూరైనా.. రహదారి నిర్మాణం ఏదీ?



✦ 70వ వార్డు నందమూరినగర్ కాలనీలో రహదారులు నిర్మించలేదు. కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ప్రారంభించడంలేదు.

– పోలుపల్లి, నందమూనగర్ కాలనీ

సమాధానం: మీ ప్రాంతంలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరై ఉంటే పరిశీలిస్తాం. రహదారి ఏర్పాటులో ఎదురవుతున్న సమస్యను గుర్తించి తగు చర్యలు తీసుకుంటాం.

– ఎన్.శివాజీ, జోన్–6 జోనల్ కమిషనరు

సబ్బవరం పీహెచ్‌సీ మార్గంలో చీకట్లు



✦ సబ్బవరం ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో వీధి దీపాల్లేక చీకట్లు వ్యాపించాయి. ఇక్కడికి రాత్రిపూట వెళ్లాలంటే రోగులు, సహాయకులు భయపడుతున్నారు. ఈ ప్రాంతమంతా పాముల పుట్టలు ఉన్నాయి. అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి.

– వెంకటాద్రి, సబ్బవరం

సమాధానం: మీ ప్రాంతాన్ని పరిశీలించి విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం. –అశోక్, ఏఈ, ఆర్‌ఈసీఎస్ సబ్బవరం

మీ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, రహదారి, వీధి దీపాలు, మురుగు, తదితర సమస్యలపై చిత్రాలను పంపాల్సిన వాట్సాప్ నెంబర్లు

పెందుర్తి, వేపగుంట	90598 98721
సబ్బవరం	80085 74807
పరవాడ	99890 07614

అదుపులోకి రాని జ్వరాలు

✦ మూడు రోజులైనా అందని రక్త పరీక్షల నివేదిక

✦ వంగలిలో కొనసాగుతున్న వైద్య శిబిరం

✦ మొత్తం 47కి చేరిన జ్వరపీడితులు



వంగలిలో కొనసాగుతున్న వైద్య శిబిరం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం వంగలి గ్రామంలో జ్వరాలు అదుపులోకి రాలేదు. పది రోజులుగా విష జ్వరాలు గ్రామస్థులపై పంజా విసిరినా అధికారులు స్పందించకపోవడంపై ఈనెల 14న 'ఈనాడుమినీ'లో 'వంగలిపై జ్వరాల పంజా' శీర్షికన కథనం వచ్చింది. దీనికి స్పందించిన అధికారులు, నేతలు ఈ నెల 14న గ్రామాన్ని సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించారు. 25 మందికి జ్వరాలు ఉన్నట్లు తేల్చారు. మంగళవారం మరో 15 మంది అదనంగా చేరారు. బుధవారం మరో 7గురు జ్వరాల బారిన పడినట్లు అధికారులు చెబుతున్నారు. వీరిలో 19 మందికి జ్వర తీవ్రత ఎక్కువగా ఉండటంతో రక్త పూతలు తీసి పరీక్షలకు పంపామని ఎంపీహెచ్‌ఈవో ఎంవీఎస్ఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. పరీక్షలకు సంబంధించిన నివేదిక ఇంకా రాలేదని తెలిపారు. వీరు కాకుండా మరో పది మంది వరకు ప్రైవేటు వైద్యుల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకుని మందులు వాడుతున్నారు. వైద్యశిబిరంలో సూది మందులు, ఫ్లూయిడ్స్ లేకుండా మొక్కుబడిగా మాత్రలు ఇస్తున్నారని చెబుతున్నారు. దీనివల్ల జ్వరాలు తగ్గడంలేదని అంటున్నారు. ఈ విషయాన్ని వైద్యబృందాన్ని అడిగితే ఫ్లూయిడ్స్, సూదిమందులు వైద్యుల పర్యవేక్షణలో ఇవ్వాలని వివరిస్తున్నారు. గుల్లేపల్లి ఆసుపత్రికి వస్తే అక్కడ ఇంజెక్షన్లు, అవసరమైతే ఫ్లూయిడ్సు ఎక్కిస్తామని చెబుతున్నారని పేర్కొంటున్నారు. అంత దూరం వెళ్లలేక ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్తున్నామని బాధితులు వాపోతున్నారు. వైద్యశిబిరంలో రక్తపూతలు తీసి 3రోజులైనా ఇంత వరకు నివేదిక రాలేదని, ఇలాగైతే వ్యాధి నిర్ధరణ ఎప్పుడు జరుగుతుంది, ఎప్పుడు చికిత్స ప్రారంభిస్తారని ప్రశ్నిస్తున్నారు.

☛ ఇదిలా ఉండగా పంచాయతీ సిబ్బంది గ్రామంలోని కాలువల్లో బ్లీచింగ్ చల్లించారు. యాంటీ లార్వా ఆపరేషన్ చేశామని చెబుతున్నారు. నేతలు వచ్చినప్పుడు గ్రామంలో దోమల నివారణకు ఏసీఎం స్ప్రే చేయిస్తామని చెప్పిన అధికారులు, ఇంత వరకు పట్టించుకోలేదని గ్రామస్థులు తెలిపారు. వెంటనే ఏసీఎం స్ప్రే చేయించాలని, వైద్యశిబిరంలో రోగులకు సూది మందులు, ఫ్లూయిడ్స్ ఇవ్వాలని కోరుతున్నారు.

చెట్లుపై అక్రమ వేటు



సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం వంగలి వెళ్లే మార్గంలో నాయనమ్మపాలెం మలుపు వద్ద ఓ వ్యక్తి చెట్టును అక్రమంగా రంపంతో కోసేశాడు. సుమారు ఆరేళ్ల కిందట సబ్బవరం నుంచి వంగలి రోడ్డుకు ఇరుపక్కలా ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటించారు. వాటి సంరక్షణకు డబ్బులు వెచ్చించారు. ఇపుడు ఓ వ్యక్తి ఏపుగా ఎదిగిన చెట్టును రంపంతో కోయడం పట్ల గ్రామస్థులు మండి పడుతున్నారు. ఇలా ఎవరి వారు చెట్లు నరుక్కుంటూ పోతే చేసిన వ్యయమంతా వృథా అవుతుందని, పచ్చదనం కనుమరుగవుతుందని అంటున్నారు. అధికారుల వెంటనే స్పందించి చెట్టును నరికిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాడి రైతులకు బిందెల పంపిణీ

సబ్బవరం, న్యూస్‌టుడే: పాడి రైతులకు హెరిటేజ్ సంస్థ అండగా ఉంటుందని సంస్థ రీజినల్ అధికారి పి.నాగ అప్పారావు అన్నారు. గురువారం సబ్బవరం బంగారమ్మపాలెం కాలనీ, ఎ.సిరసపల్లి గ్రామాల్లో 70మంది పాడి రైతులకు బుధవారం బిందెలు పంపిణీ చేశారు. నాగఅప్పారావు మాట్లాడుతూ తమ సంస్థ పాడిరైతులకు అధిక ధర చెల్లించడమే కాకుండా బీమా సదుపాయం కూడా కల్పిస్తోందన్నారు. ఏరియా మేనేజరు కె.నాగ ప్రభు, స్థానిక మేనేజరు ఎస్.వరహాలబాబు, గ్రామ సర్పంచి దాడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో 20శాతం వరినాట్లు



నాయనమ్మపాలెం వద్ద వరి నారు తీస్తున్న మహిళలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో రైతులు 20 శాతం వరి నాట్లు పూర్తి చేశారని మండల వ్యవసాయాధికారిణి ఎస్.శ్రీదేవి తెలిపారు. వాస్తవానికి మండలంలో ఏ చెరువులోనూ చెప్పుకోదగ్గ స్థాయిలో నీరు లేదన్నారు. అయినా రైతులు వ్యయ ప్రయాసల కోర్చి నాట్లు వేస్తున్నారని అన్నారు. మండలంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదైందన్నారు. జూన్‌లో 120 ఎంఎం వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 119 ఎంఎం నమోదైందన్నారు. జులైలో 149ఎంఎంకు 102.2ఎంఎం, ఆగస్టులో 191ఎంఎంకు ఇప్పటి వరకు 158.2ఎంఎం.. మొత్తం మీద మండలంలో ప్రతి నెలా తక్కువ వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. నాట్లు వేసే సమయంలో రైతులు తప్పనిసరిగా తామర పురుగు, రసం పీల్చే పురుగుల నివారణకు మోనో క్రోటోఫాస్ 1.6 ఎంఎల్, ఒక లీటరు నీటికి కలిపి నారు మడిలో పిచికారీ చేయాలని సూచించారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

పరవాడ, న్యూస్‌టుడే: అంకితభావంతో విధులు నిర్వహించే ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుందని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు అన్నారు. పరవాడ మండల పరిషత్తు కార్యాలయ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కామేశ్వరరావు స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో కామేశ్వరరావును ఎంపీపీతో పాటు కార్యాలయ సిబ్బంది సత్కరించారు.

మూడు నెలలకే ఉత్తమ అధికారిగా..

సబ్బవరం: సబ్బవరం తహసిల్దారు పైల రామారావు మండలానికి వచ్చిన మూడు నెలలకే ఉత్తమ పురస్కారం సాధించడం అభినందనీయమని జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు త్రినాధ రామకాసు అన్నారు. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రామారావు జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి చినరాజప్ప చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందన్నారు. అనంతరం శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

దోమల నివారణకు ఫాగింగ్

పెందుర్తి: జీవీఎంసీ 70వ వార్డు పరిధి చినముషిడివాడలోని పలు ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టినట్లు ఆరో జోన్ మలేరియా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పురుషోత్తపురం, ఎల్‌బీనగర్, కిశోర్ లేఅవుట్, రత్నగిరినగర్, పాపయ్యరాజుపాలెం, సప్తగిరినగర్, తదితర ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహించామన్నారు. మలేరియా, చికెన్ గన్యా, డెంగీ వంటి వ్యాధుల నియంత్రణకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.

అధ్వాన రహదారులు... మురుగు పారని కాల్వలు



శివగాయత్రీనగర్‌లో అధ్వానంగా ఉన్న వీధి

పెందుర్తి, న్యూస్‌టుడే: ఏళ్లు గడుస్తున్నా జీవీఎంసీ 70వ వార్డు పాపయ్యరాజు పాలెం శివగాయత్రీనగర్ కాలనీ అభివృద్ధికి నోచుకోకపోడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 200 వరకు నివాసాలు ఉన్నాయి. బీఆర్టీఎస్ రహదారి ఆనుకుని ఉన్న ఈ కాలనీకి వెళ్లే అనుసంధాన రహదారి నుంచి అంతర్గత రహదారుల వరకు అధ్వానంగా మారాయి. వర్షం కురిస్తే చాలు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు కాలనీలోకి ప్రవహించి నిలిచిపోతోంది. అంతర్గత రహదారులు ఇప్పటికీ మట్టి దారులుగా ఉండడంతో వర్షాల సమయంలో బురదగా మారి నడిచేందుకు వీలు లేకుండా ఉన్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

మురుగుతో అవస్థలు : శివగాయత్రీ నగర్‌లోని పలు వీధుల్లో కాల్వలను పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచి ఉంటోంది. కాలువల పక్కన మొక్కలు పెరిగిపోయి పూడిపోయాయి. దోమలు వృద్ధి చెంది సాయంత్రమైతే దాడికి దిగుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు, దుర్వాసనతో ఎక్కడ వ్యాధులు ప్రబలుతాయోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పక్కా రహదారులు, కాలువలు నిర్మించడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సక్రమంగా జరిగేలా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

CLASSIFIEDS

REAL ESTATE

FLAT FOR SALE

PMపాలెం హైవేకి ఆనుకొని మారుతి PDN ప్యారడైజ్‌లో 3 B/R (E/F) Flat అమ్మకమునకు కలదు. & VZM జిల్లాలో AGL ల్యాండ్స్ కలవారు సం॥ప్ర॥ : 9494011116.

JOBS

Wanted for Offshore Engineers, Accountant, Computer Operator, Fire & Safety, Welders, Electrician, Plumber, Fitter, Helpers. Cont: 70457 37533, 96207 70082.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥ ✆ 97059 29922.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 77310 89570, (నో ఛార్జెస్).

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77994 70139.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

FOR SALE

Institute Highly reputed & Running Successfully for 20+ yrs. A/C Class rooms, Com. lab, with all infra-structure Old Gajuwaka ✆ 8015816044, 9886433122.

CCTV

We Provide CCTV Camera Installation & Service for Apartments, School, College, All Org. more Detail. ✆ 7036345088.

COMPUTERS

కేవలం 2 Hoursలో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద IInd hand Laptop & Computers అమ్మబడును, కొనబడును. Cont: 9866321992.

COMPUTER EDUCATION

Govt కంప్యూటర్ ట్రైనింగ్ నిమిత్తం GVMC పరిధిలో సొంత ఇనిస్టిట్యూట్స్ (15 కంప్యూటర్స్+ క్లాస్ రూం) కలిగివున్నవారు లేదా నూతనంగా ప్రారంభించదలచినవారు వెంటనే Con: 9441377716.

EDUCATION

TUITIONS

IIT/ Bitsat/ Neet & Long Term exclusively only for Chemistry, Maths, physics at Home/ Institute A/C Classes ✆ 9989399329, 9441716866.

HEALTH CARE

సెక్స్ సమస్యా? సెక్స్‌పవర్ పెంచుకొనుటకు, సెక్స్, మానసిక - జీవిత సమస్యలకు అద్భుత పరిష్కారం. త్రాగే వ్యక్తికి తెలియకుండా మందు (ఆల్కహాల్, డ్రగ్స్) మాన్పించబడును. Mind Power. జగదాంబ జం॥, లేపాక్షి ప్రక్కన. ✆ 8885555513.

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సం॥ప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

వెయిట్‌లాస్‌లో భాస్కరశర్మగారికే సాధ్యమవుతున్న రిజల్ట్స్. 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా ఫిట్‌నెస్ & మోడల్ షేప్‌తో. 3 డేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

PEST CONTROL

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

MARRIAGE SERVICES

Brahmin Marriage Bureau. Contact Smt. J. Nirmala Plot 31 AU Sector XI MVP Colony. Ph: 08912530133, 9393109428.

PEOPLE CARE

OLD AGE HOME

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥, డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

REAL ESTATE

Vizagలో ఇళ్లు/ స్థలాలు/ షాపులు కొనాలన్నా, అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా/ తీసుకోవాలన్నా, కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర: @ Naidu. ✆ 9676756777.

ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాలు, పొలాలు స్థిరాస్థులు వెంటనే కొనబడును & లేదా వాటిపై వెంటనే లోన్స్ ఇవ్వబడును. బ్యాంకులోవున్నా కొనబడును/ ఇవ్వబడును. నో బ్రోకర్స్ ✆ 7730908333.

FLAT FOR SALE

New Car+ New Flat= 25 Lakhs in Home Loan Mela @ Kanithi Road Gajuwaka 100% Bank Loan. Contact: 9703400018.

1350 Sft 3 BH E/W facing 1650 Sft 3 BHK South facing. Ready to occupy Flats at Yendada. Ph: 7893126804.

3 BHK Luxerious VIP Flats @ Pedawaltair Jn. with Multi facilities 80% Bank Loans. No Brokers ✆ 9440137147.

PLOT FOR SALE

HIG VUDA Plots sale 417 + 421 = 838 Sq.Yds South Facing Fullsite / Partly Nr. Timpany School, Gajuwaka A to Z Real Estate. ✆ 9542156666.

5.35 Lacs VUDA Approved Plots (80' Road Facing) At Gandigundam. Just 2 Km To Pendurthi - Anandapuram Highway. Free Site Visit Call: 8639273289

VUDA Plots Bhogapuram Internationl Airport, Vizianagaram Rd 3 KM * Raghu Engg. College Behind 4500/- per Sq.Yd * Anandapuram 3 KM. ✆ 9866720716/ 9666696930.

కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడాప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్స్ సంప్ర॥ ✆ 7036322810.

VUDA PLOTS FOR SALE
Bank Loan,
15 Years Instalments
Near: SIMHACHALAM
Main Road : ATCHUTAPURAM
7995881655

VUDA PLOTS FOR SALE Near PENDURTHI JN.,
& Gated Community Near Educational Universities
Bank Loan, 15 Years Instalments
VENUGOPAL, Director
Terracon Projects
7995106813

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 95057 22843.

వసుంధర ఎస్టేట్ VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదు॥ ✆ 9494518797.

100 గజాలు రూ॥ 3,80,000లు మెయిన్ రోడ్డుకి ఆనుకొని సబ్బవరం మరియు అనకాపల్లిలో అతి తక్కువ ధరలో ఇళ్ళ స్థలాలు కలవు. ✆ 8143172737.

VUDA Plots @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిడ్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ భోగాపురం NH-5 హైవేకి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ ఉడా లేఅవుట్ LPతో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మకం. ✆ 7396535079.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

VUDA Plots @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥, హైవే దగ్గరలో & అచ్యుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

దువ్వాడ రైల్వేస్టేషన్ నుండి సబ్బవరం వెళ్లే 100 అ॥ రోడ్డుని ఆనుకొని గొల్లలపాలెం వద్ద గేటెడ్ కమ్యూనిటి లేఅవుట్‌లో VUDA ప్లాట్స్ కలవు. 9154146234, 8498813456.

విశాఖజిల్లాలో అతి తక్కువ ధరలో బస్ ఫెసిలిటీతో విలేజ్ ఆనుకొని ఇంటి స్థలం చ॥గ॥ 1100/-కే విత్ రి.జి.తో & DTCP అప్రూవల్ ప్లాట్స్ 1600/-కే ✆ 8121532500.

భోగాపురం/ కొత్తవలస/ ఆనందపురంల్లో VUDA అప్రూవ్డ్ Plots Govt ఉద్యోగులకు 6% (50 పైసలు) వడ్డీ రేటుతో 100% బ్యాంక్ లోన్‌తో అమ్మకం. ✆ 8885297297.

VZM కలెక్టర్ ఆఫీసుకు. 4 KM దూరంలో 200 ft., బైపాస్‌రోడ్‌కు ఆనుకొని 3 Vuda Plots. 3 DTCP Plots అర్జెంటుగా అమ్మబడును. Rs. 5000/- 3000/- Cont: 7396622711.

వైజాగ్ గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ గమ్‌సిటీ దగ్గరలో ఉడా ప్లాట్లు స్పాట్ రిజి & బ్యాంక్‌లోన్‌తో LP Noతో కలవు. సంప్ర॥ ✆ 9866301250.

COMMERCIAL SPACE FOR SALE

500 SFt North Facing Deluxe Office Space for Sale at Sankaramatam, VSP @ 20 Lakhs only. Cell: 9848194304.

REPAIRS

శ్రీసోనోవిజన్ ఎలక్ట్రానిక్స్ మీ ఇంటి వద్దనే TV, LCD, LED మైక్రోఒవెన్, వాషింగ్‌మిషన్ A/C, ఫ్రిజ్, 1 Yr వారంటీతో రిపేరు చేయబడును. ✆ 9640857599.

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

TO-LET

COMMERCIAL

1100 Sft. Commercial Space at Ram Nr. Raghavendra Swamy Temple above MRF Tryre Showroom. Contact: 7893182511.

JOBS

Wanted Exp. English & Physics Teachers to Teach VIII to X Walk-in Today & Tomorrow with Certificates, Adarsh School, Seethammadhara, TPT Colony ✆ 0891-2793860.

Medical Transcription Medlines provides Training cum immediate Job Placement for a reputed MTSO. ✆ 8106224343, 0891-6646606.

Job Opportunity: for NRI's/ Bank & Business Professionals/ Govt or Pvt Retd & VRS/ Housewives. F/P time. Age: 35 Yrs+ ✆ 9866150630.

Wanted Apartment Sales Promoters and Telecallers Walk in with Resume Happy Homes Old ITI Junction, Near NTR Statue Kancharapalem, VSP ✆ 9491252299/ 9491352299.

Wanted Telecallers, Marketing Executives. Salary + Incentives. Call: 7997995377, 9347675066.

World's Greatest Business Opportunity PT/FT Earn to High Income, No Investment, No Door to Door Sales. Qul: Any Degree, B.Tech, MBA. ✆ 96668 25999.

Req. Teahers for Ist & 2nd (All Subjects) III- V (Maths), Asst. Teachers. Sal: Upto 10,000/- Mother EM School, Town Kotha Rd. ✆ 9063628999.

Marketing Executives for Leading Pvt Sector Bank- 2 Wheeler Loans Freshers/ Exp. in 2 Wheeler Loans ✆ 9959453358, 9959453401.

Wanted Photoshop Designer (Exp), Telugu Typing. Sal: 10,000/- for Karthikeya Digitals, Ramatalkies. Ph: 7670907050, 7386469546.

Wanted Marketing Executive/ BDM with Two Wheeler for an IT Training firm. Fixed Salary+ Incentive. Con: ✆ 95733 88855.

Wanted Officeboy/ Pamphlet Distribution Boys for an IT Training Institute. Fixed Salary. ✆ 9959617459.

Wanted Pharmacist for Retail Store in Various Locations: One Year Exp. Cont No: 89788 80177, 96427 32303.

Anu Marketing Services Required Marketing Manager-1 Business Exe's-10 (Part/ Fulltime) Telecallers-5, Fixed Salary+ Incentive. ✆ 9492164234/ 9533078004.

Wanted Sales Boys/ Girls and Dispatch Boys & Computer Operator for FMCG Products at Suryabag, VSP. ✆ 9154911112/3/4.

Work Parttime & Earn Life time India's Most trusted Sliding Bank Rtd. Central/ State/ Public/ Pvt. Sec. Bankers/ Business/ NRI's Ex. Defence Fixed Sal+Inc. PF & Med. Age 70 yr. ✆ 7396700012.

"కస్టమర్ కేర్ ఆఫీసర్"గా పనిచేయుటకు వయస్సు:- 30 సం॥ పైబడి డిగ్రీ కలిగిన స్త్రీ/పు కావలెను. రిటైర్డ్/ VRS/ గృహిణులు కూడా అర్హులే. నో ఫీల్డ్ వర్క్. ఫుల్/ పార్ట్‌టైమ్ శిక్షణ ఇవ్వబడును. ఆదాయం:- 8-10 లక్షలు PA ఇంటర్వ్యూలు: ఈ రోజు & రేపు. ✆ 9492455254.

వాంటెడ్ లీడర్స్: క్రొత్తగా ప్రారంభము కానున్న బ్రాంచ్‌కి న్యూస్టాఫ్ & పార్ట్ / ఫుల్‌టైం జాబ్ చేయుటకు సిబ్బంది కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ. 9000668952, 8247319017.

18 సం॥రాల నుండి 40 సం॥రాలు వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులకు PMKVY ప్రోగ్రాం ద్వారా హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో వైజాగ్ నందు ఉచిత శిక్షణ. ఆపై ఉద్యోగం కల్పించబడును. సం॥ 9505056509, 7995057636.

Apollo Med skills (ఆరిలోవ) ద్వారా ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులకు Dialysis Cardiac Care, OT కోర్సులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ✆ 9030355699 / 9030355799.

గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీ మెస్‌లో పనిచేయుటకు హెల్పర్స్ (M) కావలెను. మంచి జీతం, భోజన వసతి కలదు. & లేడి హెల్పర్స్ సా॥ 5 to 9.30 PM కావలెను. 9030044105.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

రెడీమేడ్ షాపులో అనుభవం గల స్టాఫ్ కావలెను. జెంట్స్ 7000/-+ 4+2 వీక్లీఆఫ్+ సేల్స్ ఇన్సెంటివ్స్= 10,000/- లేడీస్ 6,000/-+ 4+2 వీక్లీఆఫ్+ సేల్స్‌ఇన్సెంటివ్స్= 9,000/- హెల్పర్స్ 5,000/- తిలక్ గార్మెంట్స్, ద్వారకానగర్, వైజాగ్. ✆ 7659961994.

ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలో ఎటువంటి ఫీజు లేకుండా పనిచేస్తూ పార్ట్‌టైం 15,000/-+ ఫుల్‌టైం 40,000/-+ వరకు సంపాదించుకునే చక్కటి అవకాశం. ✆ 8008857934.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

జీవితంలో ఉన్నతస్థాయికి చేరాలనే పట్టుదల, కష్టపడే నైజం కలిగిన అభ్యర్థులు ఒక ఇంటర్నేషనల్ కంపెనీతో వ్యాపారం చేయుటకు కావలెను. పెట్టుబడిలేదు. అర్హత: డిగ్రీ ఆపైన, ఆదాయం: మీరు కోరుకున్నంత. వివరాలకు మీ మొబైల్ నెం. SMS చేయండి. ✆ 99852 78678.

Hydలో 5 Star Hotelsలో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30 సం॥ రూం + మీల్స్ ఫ్రీ. జీ॥ 12000-14500/- ✆ 8885200700.

ఉచిత కంప్యూటర్ శిక్షణ DTP & Print పబ్లిషింగ్ కోర్సుల్లో శిక్షణిచ్చి ఉపాధి కల్పించును. శిక్షణా కాలంలో భోజనం, వసతి సౌకర్యం వుండును. గాజువాక. ✆ 9573366622.

ప్రముఖ ఆఫీస్‌నందు పనిచేయుటకు లేడీ ఆఫీసు మేనేజర్ అర్జంటుగా కావలెను. అర్హత - డిగ్రీ / MBA / PG వయస్సు 30 సం॥పైబడి. మంచి జీతం + ట్రాన్స్‌పోర్ట్ ✆ 7075575555.

RTC కాంప్లెక్స్ దగ్గరలో వున్న ధీవెన డే కేర్ సెంటర్‌లో పనిచేయుటకు ఆయా కావలెను. (ఫుల్‌టైమ్). సంప్రదించండి. ✆ 7207109932, 9246672865.

ఇంటివద్ద కంప్యూటర్ ఉన్నవారికి Data Entry టైపింగ్ ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ వర్క్స్ ఇవ్వబడును. డైలీ / మంత్లీ పేమెంట్స్. అక్కయ్యపాలెం. ✆ 7207895078.

ఉచిత కంప్యూటర్ శిక్షణ. నిరుద్యోగ యువతీ యువకులకు Maya/ Modeller కోర్సుల్లో శిక్షణిచ్చి, ఉపాధి కల్పించబడును. ✆ 77028 77622, 97046 63975.

వైజాగ్ & చెన్నై మ్యాన్‌ఫ్యాక్చరింగ్ MNC Ltd. కంపెనీలలో పనిచేయుటకు Dip., B.Tech - Mech, EEE, ECE (2014 to 17 P.O.) ట్రైనీ ఇంజినీర్స్ - 40 No's Dip. B.Tech, Autocad, 2D, 3D - 15 No's జీ: 11 to 18 వేలు. ✆ 7386651616.

ప్రముఖ మీడియా సంస్థలో న్యూస్ రీడర్స్‌గా పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో మంచి వాక్‌ధాటి ఉన్నవారికి ఇదే సువర్ణ అవకాశం. జీతం: 15000 - 20000 Age: 22-40సం॥ ✆ 8790707474.

సెంట్రల్, స్టేట్, స్టీల్‌ప్లాంట్ Govt. సంస్థలలో కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, ITI (ఆల్‌ట్రేడ్స్) బి.టెక్, Dip. ఆల్. జీ: 8-18 వేలు ✆ 7036613444.

గాజువాకలో నూతనంగా ప్రారంభించనున్న Multi Cuision రెస్టారెంట్‌కు వంటమాస్టర్స్, అసిస్టెంట్స్, వెయిటర్స్, క్లీనింగ్ చేయుటకు M/F కావలెను. ✆ 9133003121.

ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో పనిచేయుటకు ఫైనాన్షియల్ అడ్వైజర్స్ కావలెను. మంచి ఆదాయం (జాబ్ గ్యారంటి) వయస్సు: 30+ (రిటైర్డ్ ఎంప్లాయిస్/ హౌస్‌వైఫ్స్ ప్రాధాన్యత) ✆ 7893772493.

FACULTY / TEACHERS

Wanted Teachers for Physics & Social to Teach 8th to 10th Full Time or Part Time Pragathi High School, Duvvada. 9849019234.

SECURITY GUARDS

Wanted Security Guards Xth Pass good Salary ESI EPF Contact: OPDSS (P) Ltd. ✆ 9885325735.

వైజాగ్ సిటీ, డాక్‌యార్డ్, పోర్టు, స్టీలుప్లాంట్, పరవాడ, అచ్యుతాపురం, గాజువాక, మధురవాడ, మద్దిలపాలెం, RK బీచ్‌కి పనికొరకు సెక్యూరిటీ గార్డ్లు కావలెను. 10th పాస్, జీతం 15,000/-, 20,000/- రూము, భోజనం కలదు. Ph: 8019453700.

TOURS & TRAVELS

కావేరిపుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

భద్రాచలం బోటు యాత్ర *2 రో॥ *19/8 రాత్రి *పాపికొండలు *పేరంటాలపల్లి *పట్టిసీమ *పర్ణశాల *ద్వారకా తిరుమల *భువనేశ్వరి ట్రావెల్స్ ✆ 9866955238, 9849656525.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విజయ్‌బాబు అరెస్టుకు పోలీసుల యత్నం

- ✦ విదేశాలకు వెళ్లే యత్నంలో నిందితుడు
- ✦ పాస్‌పోర్టు అధికారులను అప్రమత్తం చేసిన పోలీసులు
- ✦ మలుపులు తిరుగుతున్న విద్యార్థిని ఫొటో మార్ఫింగ్ కేసు

ఈనాడు, విశాఖపట్నం: నగరానికి చెందిన న్యాయశాస్త్ర విద్యార్థినిని మరో విద్యార్థి వేధించిన కేసు మలుపులు తిరుగుతోంది. ఈ నెల 11న రాత్రి కేసు నమోదైనప్పటికీ పోలీసులు నిందితుడ్ని నేటికీ అరెస్ట్ చేయలేదు. తన ఫిర్యాదు విషయంలో ఎంవీపీ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితురాలి బంధువులు నేరుగా డీసీపీకి ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు బాధ్యతలు హార్బర్ సి.ఐ. బంగారుపాపకు అప్పగించారు. ఇంతలో నిందితుడు విదేశాలకు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నాడని హార్బర్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో పాస్‌పోర్ట్ కార్యాలయ అధికారుల్ని అప్రమత్తం చేశారు.



ప్రధాన నిందితుడు జి.విజయ్‌బాబుపై అధికారికంగా లుక్‌అవుట్ నోటీసులు జారీ చేయడానికి రంగం సిద్ధం చేశారు.

న్యాయశాస్త్ర విద్యార్థిని ఫొటోల్ని మార్ఫింగ్ చేసిన ఉదంతం న్యాయశాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నిందితుడి తండ్రి కూడా న్యాయవాది కావడంతో తన కుమారుడిని ఎలాగైనా రక్షించుకోవడానికి తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. వెంటనే కేసు నమోదు కాకుండా ఎంవీపీ పోలీసులపై ఒత్తిడి వచ్చినట్టు తెలుస్తోంది. బాధితులు ఏమాత్రం తగ్గకుండా విషయాన్ని వెంటనే పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు కేసును మహిళా సీఐకి అప్పగించారు. ఆమె నిందితుడ్ని అదుపులోకి తీసుకోవడానికి గాలింపు బృందాల్ని రంగంలోకి దించారు. నిందితుడెక్కడున్నాడన్నది నేటి వరకూ ఆచూకీ లేదు. మరోపక్క బాధితురాలి ఫొటోల్ని మార్ఫింగ్ చేయడానికి అతడికి సహకరించిందెవరు? అతను తన సెల్‌ఫోన్ నెంబరు నుంచి ఎంత మందికి ఆ అసభ్యకర చిత్రాల్ని పంపాడు? నిందితుడు ఉపయోగిస్తున్న ఫోన్ నెంబర్లు ఎవరి పేరుతో ఉన్నాయి? ఎన్ని నెంబర్లు ఉపయోగిస్తున్నాడు? తదితర అన్ని విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అతను విదేశాలకు వెళ్లే ప్రయత్నంలో ఉన్నట్లు అతని మిత్రుల ద్వారా తెలియడంతో బాధితురాలి తరపు వారు పోలీసులకు సమాచారం అందించారు. అధికారికంగా ఒకట్రెండు రోజుల్లో లుక్‌అవుట్ నోటీసు కూడా ఇవ్వనున్నారు.

ప్రాణరక్షణ కల్పించాలి

పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: భార్య తన ప్రియుడితో కలిసి ప్రాణాలు సైతం తీస్తానని బెదిరిస్తోందని, తనకు ప్రాణరక్షణ కావాలని బాధితుడు బుధవారం సాయంత్రం నగర పోలీసు కమిషనర్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. శాంతిభద్రతల డీసీపీ కె.ఫకీరప్ప, ఏసీపీ ఎ.నరసింహామూర్తికి అతను ఫిర్యాదు అందించాడు. అనంతరం బాధితుడు అప్పలనాయుడు విలేకర్లతో మాట్లాడాడు. తాటిచెట్లపాలేనికి చెందిన తాను ఇటీవల బంధువులు చూసిన ఓ యువతిని ఈ ఏడాది ఫిబ్రవరిలో పెళ్లి చేసుకున్నానన్నారు. ఆమెకు నగరంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తోన్న తట్టా శంకర్‌రావు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని అప్పలనాయుడు ఆరోపించారు. ఆమెకు నచ్చచెప్పినా వినకుండా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోందన్నారు. వారి మధ్య జరుగుతున్న వ్యవహారంపై ఇటీవల తాను ఇంట్లో సీసీ కెమెరా అమర్చి ఆధారాలు సేకరించానని, దీంతో తన భార్య, ఆమె ప్రియుడు కక్ష కట్టి తనపై తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. ఇటీవల వారు తనను కొట్టారని కూడా ఆరోపించారు. వారిద్దరూ తనను అంతమొందిస్తారేమోననే ఆందోళనతోనే.. ఆధారాలతో పోలీసులను ఆశ్రయించినట్టు చెప్పాడు. దీనిపై ఏసీపీ నరసింహామూర్తి మాట్లాడుతూ ఈ కేసును స్థానిక పోలీసు స్టేషన్‌కు బదిలీ చేస్తున్నట్టు తెలిపారు.

భూ కుంభకోణాల వెలికితీతకు 13 జిల్లాల్లోనూ 'సిట్' వేయాలి

సీతంపేట, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో భూ కుంభకోణాల వెలికితీతకు నియమించిన సిట్ బాగా పని చేస్తోందని విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో నెలకొన్న భూ కుంభకోణాల వెలికితీతకు సిట్‌ను నియమించాలని, వీటి పర్యవేక్షణకు ఒక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలన్నారు. నగరంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం భూములు చాలా అన్యాక్రాంతమయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. ఏయూకు సంబంధించిన రికార్డులు అందుబాటులో లేవని, వీటిని నిగ్గుతేల్చేందుకు ఒక అధికారిని కూడా ఇంతవరకూ నియమించలేదన్నారు. దీన్ని కూడా విచారించాలని డిమాండ్ చేశారు.

కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

వీపీటీ ఛైర్మన్ ఎంటీ కృష్ణబాబు

మహారాణిపేట, న్యూస్‌టుడే: పోర్టు ద్వారా వెలువడే కాలుష్య నివారణకు అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని విశాఖ ఓడరేవుల ఛైర్మన్ ఎంటీ కృష్ణబాబు అన్నారు. బుధవారం పోర్టు ఆవరణలో రహదారులను ఊడ్చే యంత్రంతో (మెకానికల్ రోడ్ స్వీపింగ్ మెషీన్) కూడిన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ యంత్రం చాలా అత్యాధునికమైనదన్నారు. జీపీఎస్ విధానంతో పనిచేస్తుందన్నారు. రహదారులపై ఉన్న దుమ్ము ఊడ్చేటప్పుడు వీడియో రికార్డింగు కూడా ఉంటుందన్నారు. దీని నిర్వహణ కోసం ఏడాదికి రూ. 80 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఇప్పటికే దుమ్ము లేవకుండా పోర్టు పరిసర ప్రాంతాల్లో నీటితో తడుపుతున్నామన్నారు. బొగ్గు నిల్వలపై టార్పాలిన్లు వేస్తున్నామని, పోర్టును ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో ఎత్తైన గోడలు నిర్మించి కాలుష్యం పరిసర ప్రాంతాలకు సోకకుండా చూస్తామన్నారు. ఇలాంటి చర్యల వల్ల ఓడరేవులో కాలుష్యం తగ్గుముఖం పట్టిందన్నారు. కార్యక్రమంలో ఉప ఛైర్మన్ పీఎల్ హరనాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



రహదార్లు వూడ్చే యంత్ర వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంటీ కృష్ణబాబు

భూ బాధితుల కోసం సీపీఎం పోరుబాట

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక భూబాధితులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సీపీఎం పోరుబాట సాగిస్తుందని ఆ పార్టీ నగర కార్యదర్శి బి.గంగారావు స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఈనెల 23న గాజువాకలో భారీ బహిరంగ సభ, 26న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. గాజువాక సీపీఎం కార్యాలయంలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టాల్లో షరతులు ఎత్తివేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని చెప్పారు. జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, నగర సభ్యుడు జి.సుబ్బారావు, కిరీటం మాట్లాడారు. ఆందోళనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా నాయకుడు గంగారావు

పట్టుబడిన మందుబాబులు


గాజువాక, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న మందుబాబులకు జరిమానా, శిక్ష విధిస్తూ విశాఖ ఫస్ట్ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పునిచ్చింది. న్యూపోర్టు ట్రాఫిక్ ఎస్సై కొండ వివరాల ప్రకారం.. స్టేషన్ పరిధిలో తనిఖీ చేస్తుండగా ఏడుగురు మందుబాబులు పట్టుబడ్డారు. ఆల్కామీటర్‌లో ఒక్కొక్కరికి 200 పాయింట్లకు మించి నమోదు కావడంతో కేసు నమోదు చేసి కోర్టుకు నివేదించారు. ఏడుగురికి వెయ్యి చొప్పున జరిమానా, వారిలో ఒకరికి మూడు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

వాతావరణం... గుప్పిట పట్టేద్దాం!

అదేదో సినిమాలో "గాలి కనబడుతుందా?" అని ఏవీఎస్ అడిగితే బ్రహ్మానందం వేసిన బిక్కమొహం చూసి మనమంతా పొట్ట చెక్కలయ్యేలా నవ్వి ఉంటాం. కనిపించని గాలి ఎన్నో అద్భుతాలు సృష్టిస్తుంది.

"రుతుపవనాలు వచ్చేస్తున్నాయి" అని పత్రికల్లో వెలువడే వార్తకు ఆకాశం వైపు ఆశగా చూసే రైతన్న ఫొటో కచ్చితంగా ఉంటుంది. అంటే గాలి తర్వాత మేఘానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో అర్థమవుతుంది.

చెట్టుమీద కాయను.. సముద్రంలో ఉప్పును కలిపినట్టుగానే.. గాలికి, ఆ మేఘానికి మధ్య విడదీయలేని సంబంధం కూడా కుదిరింది. అదే అల్పపీడన ద్రోణి నుంచి ఉప్పెన వరకూ మారి వర్షాల నుంచి విపత్తుల వరకూ అన్నీ మోసుకొస్తుంటుంది.



ఆకాశంలో మబ్బులు చూసి కచ్చితంగా మంచి వర్షం పడుతుందని భావిస్తాం. అంతలోనే ఆ మేఘాలు ఎక్కడికో తరలిపోతాయి. మరెక్కడో కుండపోతను సృష్టిస్తాయి. ఇంతకన్నా ఆశ్చర్యమేమిటంటే అక్కయ్యపాలెంలో వర్షముంటే ఆ పక్కనే ఉన్న మురళీనగర్‌లో ఎండ చిర్రెత్తుతుంది. బీచ్ మొత్తం తడిసి ముద్దవుతుంటే.. సమీపంలోని జగదాంబ ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ఇలాంటి 'పిన్‌పాయింటెడ్' మార్పులకు కూడా ఒకటే కారణం... అదే వాతావరణం!!


ఎన్నో వింతలతో.. మరెంతో భూభౌతికశాస్త్ర అనుబంధంతో అత్యంత క్లిష్టంగా నిర్మితమైన వ్యవస్థే వాతావరణం. అదే లేకుంటే ఈ భూగ్రహానికి 'బ్లూ ప్లానెట్' అనే పేరు వచ్చిఉండేదే కాదు. సూక్ష్మజీవులు వంటి సరళ ప్రాణుల నుంచి మానవుడు అనే సంక్లిష్ట జీవి వరకూ ప్రాణకోటికి ఇది ఆవాసంగా మారి ఉండేది కాదు. భూ గ్రహం బృందావనంలా భాసిల్లడంలో కీలకమైన 'వాతావరణం'లోని కొన్ని అంశాలనైనా ఆకళింపు చేసుకోవాల్సిన అవసరం అందరికీ ఉంది. తద్వారా భూ గ్రహ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మనవంతు ఏంచేయాలో అవగాహన ఊడా ఏర్పడుతుంది.


> వాతావరణ హెచ్చరిక... సముద్రమట్టానికి 5 కి.మీ నుంచి 7.6 కి.మీ దూరంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ఫలితంగా రాష్ట్రంలోని పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి.

> పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. దాని ప్రభావం రాష్ట్రం మీద ఉండే అవకాశం ఉంది. కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో విస్తారంగానూ, తెలంగాణలో ఓ మోస్తరుగాను వర్షాలు కురుస్తాయి. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు అప్రమత్తంగా వ్యవహరించాలి.

.. ఈ తరహాలో విడుదలయ్యే ఎన్నో వాతావరణ నివేదికల్ని చదివే ఉంటాం. రేడియో, టీవీల్లో వినే ఉంటాం. కానీ ఈ విషయంలో ఒక్కో పదానికి ఒక్కో నిర్దిష్టమైన అర్థం ఉంటుంది. అది తెలిసినవారు చాలా తక్కువ మందే ఉంటారు. ఇది తెలియకే.. చాలామంది వాతావరణ సూచనల్లో తేడాలున్నాయనే మాట అంటుంటారు. వాతావరణ నివేదికల్లో వ్యక్తమయ్యే కొన్ని పదాలు, వాక్యాల లోతుల్లోకి వెళ్తేనే ఆ తీవ్రతేమిటో తేటతెల్లమవుతుంది.

నివేదికల్లో ప్రతి పదానికి ఓ నిర్దిష్ట అర్థం తెలుసుకుంటే అందరికీ ఉపయోగం





తీవ్ర తుపాను(సివియర్ సైక్లోన్)

గాలులు 102 నుంచి 124 మధ్య వీస్తూ ముందుకు కదులుతుంటే దాన్ని తీవ్ర తుపాను అంటారు. దీని పరిధి, కలిగించే నష్టం చాలా ఎక్కువగా ఉంటాయి.

ఈనాడు, విశాఖపట్నం


పీడనం ఎలా తగ్గుతుందంటే..

కీలక సూత్రం: అధిక ఉష్ణోగ్రతలు, గాలికి మధ్య ఉన్న అవినాభావ సంబంధం.

ఒక ప్రాంతంలో పీడనం తగ్గడానికి లేదా పెరగడానికి పై సూత్రమే కీలకం. ఒక ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతల ఉన్నపుడు అక్కడి గాలులు వేడెక్కుతాయి. ఆ వేడికి అవి బరువును కోల్పోతాయి. అలా తేలికైన గాలుల సాంద్రత తగ్గిపోయి పైకెళ్తాయి. ఎప్పుడైతే గాలి పైకెళ్తుందో.. అక్కడ పీడనం తగ్గిపోతుంది. ఈ ప్రక్రియ జరిగిన మరుక్షణమే పీడనం ఎక్కువగా ఉన్న పక్క ప్రాంతాల నుంచి గాలి ఈ ప్రాంతం వైపు వచ్చేస్తుంటాయి. ఆ గాలులు సముద్రం మీదుగా వస్తే తేమను మోసుకొచ్చి వర్షాన్నిస్తాయి. అలాకాకుండా మరో భూప్రాంతం నుంచే వస్తే పొడిగాలులే తప్ప వర్షానికి ఆస్కారం ఉండదు.

★ నైరుతి రుతు పవనాలు సముద్రం మీదుగా రావడం వల్లనే అధిక వర్షాన్ని తెస్తాయి. ఈశాన్య రుతుపవనాల్లో ఎక్కువభాగం ఉత్తర భారత భూభాగం నుంచి రావడం వల్ల వాటిలో తేమ ఉండదు. కానీ ఈశాన్య రుతుపవనాల్లో ఒక శాఖ బంగాళాఖాతం మీదుగా ప్రయాణించడం వల్ల తేమను ఇముడ్చుకుని కోరమాండల్ తీరం మీదుగా ప్రయాణించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, తమిళనాడుకు వర్షాలు పడతాయి.

ఎంత ఎత్తులో ఉంటే అంత లాభం..




ఆకాశంలో ఉపరితల ఆవర్తనం నమూనా చిత్రం


ఉపరితల ఆవర్తనాలు బాగా ఎత్తులో ఏర్పడుతుంటాయి. భూమి నుంచి 12 కి.మీ ఎత్తులో కూడా ఇవి ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. గాలి ఎత్తుకు వెళ్లేకొద్దీ చల్లబడుతూ ఉంటుంది. క్యుములోనింబస్ మేఘాలుగా పరివర్తనం చెందుతూ ఉంటుంది. ఇలా ఎంత ఎత్తుకెళ్లి మేఘాల్లా మారి కరుగుతుందో అంత మంచి వర్షాలు కింది ప్రాంతాలకు దక్కుతాయి. తక్కువ ఎత్తులో ఉంటే వర్షప్రభావం కాస్త తక్కువగా ఉంటుంది.

ప్రతీ 3 గంటలకూ పర్యవేక్షణ..

రానున్న పలు రోజుల్లో వాతావరణం ఎలా ఉండబోతోందో అంచనాలు వేయడానికి వాతావరణశాఖ అధికారులు తీవ్రంగా శ్రమిస్తుంటారు. గాలిలో తేమ శాతం, ఏర్పడుతున్న మేఘాలు, వాటి కదలిక.. ఇలాంటివన్నీ పరిశీలించడానికి.. ఉపగ్రహ చిత్రాలు, రాడార్ల చిత్రాల్ని పరిశీలిస్తున్నారు. అలాగే వివిధ వాతావరణ కేంద్రాల నుంచి సమాచారం కూడా తీసుకుంటున్నారు. ఇవన్నీ పరిశీలించి, పరిశోధించిన తర్వాతే ఒక నిర్ణయాన్ని వెల్లడిస్తారు. ఈ పనిని శాస్త్రవేత్తలు రోజూ ప్రతీ 3 గంటలకూ చేస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి ఈ తరహా పరిశీలనలు హైదరాబాద్ వాతావరణ కేంద్రంలో, విశాఖపట్నం తుపాను హెచ్చరికల కేంద్రంలోనూ జరుగుతూ ఉంటాయి. ఈ రెండు కేంద్రాలు వారం రోజుల వరకూ వాతావరణ అంచనాల్ని వెల్లడిస్తాయి. అదే దిల్లీ, పుణెలోని వాతావరణ కేంద్రాలు 4 నెలల పాటు వాతావరణం ఎలా ఉండబోతోందో విశ్లేషించి చెబుతాయి.



పీడనం.. గాలి.. 'అల్పపీడన ద్రోణి'... (డిప్రెషన్)




కీలక సూత్రం: పవనాలు అధిక పీడనం నుంచి అల్పపీడనం వైపు నిరంతరం వీస్తుంటాయి.

వాతావరణం మొత్తం పీడనం, గాలి మీదే ఆధారపడి ఉన్నాయంటున్నారు వాతావరణశాఖ అధికారులు. ఒక ప్రాంతంలో పీడనం తగ్గితే దాన్ని భర్తీ చేసేందుకు అధిక పీడన ప్రాంతం నుంచి పవనాలు రివ్వున వస్తుంటాయి. అయితే భూమి తనచుట్టూ తాను తిరగడం వల్ల ఆ పవనాలు అల్పపీడన ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో భర్తీ చేయలేవు. కానీ దానిచుట్టూ వేగంగా తిరుగుతూ 'అల్పపీడన ద్రోణి'ని ఏర్పరుస్తాయి. అలా మొదలయ్యే అల్పపీడనం వాతావరణంలోని ఉష్ణోగ్రతలు, అందుబాటులో ఉండే నీటిఆవిరి ఆధారంగా మరింత బలపడుతూ పెను తుపాను, ఉప్పెన వరకూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది.

32 నుంచి 47 వరకూ బంగాళాఖాతంలో ఏటా సగటున ఏర్పడే అల్పపీడన ద్రోణులు

'వాయుగుండం' (సైక్లోనిక్ స్టార్మ్) ఏం చేస్తుంది..



వాతావరణ వ్యవస్థలో ఏర్పడిన 'అల్పపీడనం' బలపడి 'తీవ్ర అల్పపీడనం'గా మారిన తర్వాత ఏర్పడేదే వాయుగుండం. ఇది ఏర్పడిన ప్రాంతానికి ఇతర చోట్ల నుంచి తేమతో కూడిన గాలులు తీవ్ర వేగంతో వస్తుంటాయి. ఇలా వచ్చిన గాలులు సముద్రంలో వాయుగుండం ఏర్పడినచోట సుమారు 13 కి.మీ ఎత్తు వరకూ వ్యాపిస్తాయి. ఈ గాలుల తీవ్రతను బట్టే వాయుగుండం తన దిశను మార్చుకునే ప్రయత్నం చేస్తుంది. ఉదాహరణకు బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది అనుకుందాం. ఇది తన దిశను వాయవ్య, పశ్చిమ దిశగా మార్చుకుంటే.. ఆ ప్రభావం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మీద ఉంటుంది. బంగాళాఖాతంలో అండమాన్ నికోబార్ దీవుల సమీపంలో ఏర్పడే వాయుగుండాల వల్లే తెలుగు రాష్ట్రాలకు మంచి వర్షాలు కురుస్తాయి.

11 నుంచి 18 వరకూ బంగాళాఖాతంలో ఏడాదికి ఏర్పడే వాయుగుండాలు



ద్రోణుల సందడి..




భూమిపై తక్కువ పీడనం ఉన్న ప్రతీచోటా అల్పపీడనం ఏర్పడుతుంది. ఇక్కడ వాతావరణశాఖ శాస్త్రవేత్తలు ఏం చేస్తారంటే.. రోజువారీ అటు ఇటు అధికపీడనం ఉండి, మధ్యలో అల్పపీడనం ఉన్న ప్రాంతాలన్నింటినీ గుర్తిస్తారు. ఇలా గుర్తించిన అల్పపీడన ప్రాంతాలన్నింటినీ కలిపేలా భూ పటం మీద ఓ గీత గీస్తారు. ఈ గీతనే అల్పపీడన ద్రోణిగా వారు భావిస్తున్నారు. అంటే ఈ ద్రోణి ఉన్నచోటల్లా తేమతో కూడిన గాలులు రావడం, మేఘాలు ఏర్పడటం, వర్షాలు కురవడం జరుగుతూ ఉంటుంది. ఏయే జిల్లాలు లేదా రాష్ట్రాల గుండా ఈ గీతలు వెళ్తాయో అక్కడ ఎక్కువ మేఘావృతమై వర్షాలు కచ్చితంగా పడతాయని వాతావరణశాఖ చెబుతుంటుంది.

★★ ఇదే పరిస్థితి ఆకాశంలో కూడా ఏర్పడితే దాన్ని ఉపరితల ద్రోణిగా పరిగణిస్తున్నారు. వేడిగాలులు ఆకాశంలోకి వెళ్లేకొద్దీ చల్లబడి మేఘాల్లా మారతాయి. ఇలా పైకెళ్లేకొద్దీ కింది ప్రాంతమంతా అల్పపీడనంగా మారుతుంటుంది.

★★ ఇలా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే గాలులు ఇక్కడ అల్పపీడన ప్రాంతంలో కలిసే సమయంలో అపసవ్యదిశగా వృత్తంగా తిరిగి విస్తరిస్తుంటాయి. ఈ గాలులు ఒక రింగులా తలపిస్తాయి. దీన్నే ఉపరితల ఆవర్తనంగా వాతావరణశాఖ శాస్త్రవేత్తలు చెబుతారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం.. (డీప్ డిప్రెషన్)



ఈ పదం చాలా ప్రముఖమైనది. పత్రికల్లో చాలాసార్లు చదివే ఉంటాం. ఇదెలా సాధ్యం..? దీంతో ఉపయోగమేమిటి? దీనికి వాతావరణ అధికారులు చెప్పే సమాధానమేమిటంటే... సముద్రంలో నీటి ఉపరితల ఉష్ణోగ్రత 27 డిగ్రీలు, అంతకన్నా ఎక్కువకు చేరుకున్నప్పుడు.. ఆ నీరు ఆవిరిగా మారి, ఉపరితల వాతావరణంలోకి ప్రవేశిస్తుంది. ఇక్కడ కూడా అదే సూత్రం.. ఎప్పుడైతే నీటిఆవిరి పైకెళ్లిందో.. అక్కడ పీడనం తగ్గుతుంది. తక్కువ పీడనం ఉంటే.. ఇతర ప్రాంతాల నుంచి గాలి ఈ ప్రాంతం వైపు వస్తుంది. అదే అల్ప పీడనం పెరుగుతూ పోతే.. గాలిలో వేగం కూడా బాగా పెరుగుతుంది. ఈ గాలుల వేగాన్ని బట్టి.. అధికారులు ఒక అంచనాకు వస్తున్నారు. సముద్రం వైపుగా గాలివేగం 32కి.మీ, అంతకన్నా తక్కువగా ఉంటే.. ఆ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లుగా చెబుతున్నారు.

★★ **ఆసక్తికర అంశం:** అల్పపీడన ప్రాంతంలో ఒక ఆసక్తికర అంశం ఉంది. ఇతర ప్రాంతాల నుంచి తేమను మోసుకొచ్చిన గాలులు.. ఈ ప్రాంతంలోకి చేరుకోగానే.. అక్కడ ఉన్న 27 డిగ్రీలు, అంతకన్నా ఎక్కువగా ఉన్న ఉష్ణోగ్రత ప్రభావానికి లోనవుతాయి. దీంతో అవి కూడా ఆవిరై వాతావరణం పైస్థాయిలకు వెళ్లేందుకు అవకాశం ఏర్పడుతుంది.


★★ **ప్రభావం 1000 కి.మీ దాకా:** అల్పపీడనం ఎన్ని రోజులు స్థిరంగా ఉంటే వర్షాలు అంత బాగా పడతాయి. ఈ ప్రభావం అల్పపీడన ప్రాంతానికి 500 కి.మీ నుంచి 1000 కి.మీ వ్యాసార్థం వరకూ ఉంటుంది. అంటే.. అంత దూరంలో ఉన్న ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలుంటాయి. వాతావరణంలో ఉండే తేమ.. మేఘాలుగా మారి క్యుములోనింబస్ లాంటి చిక్కనైన నల్లటి మబ్బులుగా మారితే కుండపోత వర్షాల్ని కురిపిస్తాయి.

★★ **50 మీటర్లు లోతు వరకూ:** సముద్ర ఉపరితలంలోని నీరు 27 డిగ్రీల సెల్సియస్, అంతకుమించిన ఉష్ణోగ్రతకు చేరితే.. ఈ వేడి ప్రభావం సముద్రంలో 50 మీటర్లు లోతు వరకు ఉంటుంది. ఉష్ణోగ్రత ప్రభావాన్ని బట్టి ఆవిరి వాతావరణంలో కలుస్తుంటాయి.

తుపాన్లు.. భయాలు..

వాయుగుండంగా మారిన ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తగ్గకుండా ఉంటే.. వర్షాల తీవ్రత బాగా పెరుగుతుంది. ఇక్కడ పీడనం బాగా తగ్గిపోయే కొద్దీ గాలి వేగంలో విపరీత మార్పులుంటాయి. అదే తుపాను, తీవ్ర తుపాను, అతితీవ్ర తుపాను, పెను/ప్రచండ తుపాన్లు/ఉప్పెనలుగా మారే అవకాశాలు ఉన్నాయి.

■ **తుపాను కన్ను:** వాయుగుండం తుపానుగా మారే సమయంలో నీటి ఆవిరితో కూడిన గాలులు పైస్థాయికి వెళ్లి.. మేఘాలుగా మారతాయి. ఇందులో కొంత గాలి తిరిగి అదే దిశగా కిందికి వచ్చేస్తుంది. ఈ ప్రక్రియంతా 'కన్ను' ఆకారంలో ఉన్న వృత్తంగా సముద్రం, ఆకాశం మధ్య కనిపిస్తుంది. దీన్ని 'సైక్లోనిక్ ఐ' అంటారు. ఈ 'తుపాను కన్ను' లోపల గాలి, మేఘాలు, వర్షం ఏమీ ఉండవు. ఆ ప్రాంతం చాలా ప్రశాంతంగా ఉంటుంది. 'తుపాను కన్ను' విస్తీర్ణం 10 నుంచి 60 కి.మీ వరకూ ఉండొచ్చు.



■ **ఆ గోడే శాసిస్తుంది..:** తుపాను కన్ను చుట్టూ మూడుపొరల్లో గోడ విస్తరించి ఉంటుంది. దీనిలో విపరీతమైన వేగంతో గాలి, దట్టమైన క్యుములోనింబస్ మేఘాలు తిరుగుతూ కుండపోత వర్షాన్ని కురిపిస్తుంటాయి. ఉరుములు, మెరుపులు కూడా అదే స్థాయిలో ఉంటాయి. ఈ పొరల్లో గాలి తీవ్రతను బట్టి.. వాటి దిశను బట్టి.. ఇది ఏ రకమైన తుపానో, ఎంత తీవ్రంగా తీరం తాకుతుందో డాప్లర్ రాడార్ ద్వారా వాతావరణశాఖ శాస్త్రవేత్తలు గుర్తిస్తున్నారు. ప్రతీ తుపాను ప్రభావం తన కేంద్ర బిందువు నుంచి 1000 - 1500 కి.మీ వరకూ విస్తరిస్తుంది.

కీలక సూత్రం: తుపాను(సైక్లోన్)లు ఉత్తరార్ధ గోళంలో అపసవ్య దిశలోనూ... దక్షిణార్ధ గోళంలో సవ్య దిశలోనూ తిరుగుతుంటాయి.

ఎంత వర్షం పడేదీ ఎలా చెబుతారు..




సాధారణంగా వాతావరణశాఖ తమ నివేదికల్లో 'అక్కడక్కడ', 'పలుచోట్ల', 'చాలాచోట్ల' వర్షాలు పడతాయనే పదాలు వాడుతూ ఉంటుంది. మేఘాల కదలికల్ని బట్టి, వాటి తీవ్రత ఆధారంగా ఆయా ప్రాంతాల్లో ఎంత వర్షం పడుతుందనే అంచనాల్ని వేస్తారు.

★★ ఒక జిల్లాలో 25-50 శాతం భూభాగంలో వర్షాలు పడతాయని అంచనాకు చిక్కితే అక్కడ 'కొన్ని చోట్ల' వర్షాలు పడతాయని అంటారు.

★★ అదే 51-75 శాతం భూభాగంలో కురిసే అవకాశాలుంటే 'చాలాచోట్ల' అనే పదాన్ని ఉపయోగిస్తారు. ★★ 76-100 శాతం మధ్య ఉంటే 'అనేకచోట్ల' వర్షాలు పడతాయని నిర్ణయిస్తారు.

గీతలు చెప్పే కథలు



★★ **సమోష్ణోగ్రత రేఖలు(ఐసోథెర్మ్స్):** భూమిపై సమాన ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతాలను కలుపుతూ గీసే ఊహారేఖలివి.

★★ **సమభార రేఖలు(ఐసోబార్స్):** సమాన పీడనం కలిగిన ప్రాంతాలను కలుపుతూ గీసే ఊహారేఖలు.

★★ ఇవి రెండూ ఒక ప్రాంతంలో ఉన్న ఉష్ణోగ్రతలను బట్టి అక్కడ అల్పపీడనం ఉందా? లేక అధిక పీడనం ఉందా అనే విషయాన్ని స్పష్టంచేస్తాయి. సమభార రేఖల విలువ 760 ఉంటే అది సాధారణ పీడనాన్ని, అంతకంటే తక్కువ ఉంటే అల్పపీడనాన్ని తెలుపుతాయి. 760 కంటే ఎక్కువ విలువ ఉంటే అక్కడ అధిక పీడనం ఉన్నట్టు లెక్క. సమభార రేఖల విలువ పడిపోతూ.. చాలా దగ్గరదగ్గరగా వెళ్తుంటే అక్కడ వాయుగుండం లేదా తుపాను ఏర్పడినట్టు భావించవచ్చు.

గంటకు గాలి వేగ సంకేతం ఇలా...

- 32 కి.మీ, అంతకన్నా తక్కువ: అల్పపీడనం
- 32-51 కి.మీ మధ్య: వాయుగుండం
- 52-62 కి.మీ మధ్య: తీవ్ర వాయుగుండం
- 63-87 కి.మీ మధ్య: తుపాను
- 88-118 కి.మీ మధ్య: తీవ్ర తుపాను
- 119-220 కి.మీ మధ్య: అతి తీవ్ర తుపాను
- 221 కి.మీ మించి: పెను/ప్రచండ తుపాను/ఉప్పెన

వెబ్‌సైట్లు..
దిల్లీ: www.imd.gov.in
హైదరాబాద్: www.imdhyderabad.gov.in
విశాఖపట్నం: www.cwcvsk.gov.in

సాధారణ వర్షాలు.. తెలుగు రాష్ట్రాలపై కురిసే వర్షాలన్నీ.. దక్షిణం, ఆగ్నేయం, అలాగే నైరుతి దిశగా అరేబియా సముద్రం నుంచి వచ్చే తేమగాలుల వల్లే వీస్తున్నట్లు వాతావరణశాఖ చెబుతోంది.

'మోస్తరు' నుంచి 'కుంభవృష్టి' వరకూ... వర్షాన్ని సెంటీమీటర్ల ఆధారంగా కొలిచి, వాటి స్థాయిని 'మోస్తరు' నుంచి 'కుంభవృష్టి/కుండపోత' వరకూ నిర్ణయిస్తారు.

- 2 సెం.మీ లోపు: తేలికపాటి జల్లులు
- 2-6 సెం.మీ: మోస్తరు వర్షం
- 7-11 సెం.మీ: భారీ వర్షం
- 12-20 సెం.మీ: అతి భారీ వర్షం
- 21 సెం.మీ. మించి: కుంభవృష్టి

క్రీడాకారులను తీర్చిదిద్దడానికే అకాడమీల ఏర్పాటు

రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

పరవాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని విద్యార్థులను ఒలింపిక్స్ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం క్రీడా అకాడమీలను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్లో శాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి విలువిద్య, రైఫిల్ షూటింగ్ క్రీడా అకాడమీలను బుధవారం సాయంత్రం మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ సింధు ఒలింపిక్స్‌లో పతకం సాధిస్తే తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు పోటీపడి ఆమెకు నజరానా ప్రకటించాయని, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు రూ.50 లక్షలు కూడా ఇవ్వడం లేదన్నారు. క్రీడలకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించాలని, ఒక్క రైల్వే, ఆయిల్ కంపెనీల్లోనే క్రీడాకోటాలో ఉద్యోగాలు ఇస్తున్నారని, మిగతా విభాగాల్లో కూడా ఆ నిబంధన పక్కాగా అమలు చేయాలన్నారు. గ్రామీణప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో బాగా రాణిస్తున్నారని, వారిని సానపెడితే జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతారన్నారు. క్రీడా అకాడమీ నిర్వహణకు ముందుకొచ్చిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. రాష్ట్ర క్రీడల, యువజనశాఖ ముఖ్య కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా ఆరు అకాడమీలను ఏర్పాటు చేశామన్నారు. సంస్కృతి గ్లోబల్ స్కూల్లో విలువిద్య, రైఫిల్ షూటింగ్ అకాడమీ కొంతకాలం పాటు నడుస్తుందని, కలెక్టర్ నగరంలో స్థలం కేటాయిస్తే 5,6 నెలల్లో మంచి వసతులతో కూడిన అకాడమీ నిర్మిస్తామన్నారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విశాఖను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం విద్యార్థుల రైఫిల్ షూటింగ్, విలువిద్య, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, పాఠశాల ఛైర్మన్, జిల్లా ఆర్చరీ సంఘం అధ్యక్షుడు పి.సూర్యనారాయణరెడ్డి, డీఎస్‌డీవో జూన్ గెల్లాట్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరావు, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, స్టీలుప్లాంట్ ఈడీ శ్రీవాత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

✦ క్రీడా అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి రాలేదు. దీనిపై ఎమ్మెల్యే బండారును సంప్రదిస్తే తాను నంద్యాలలో ఉన్నాయని, మంత్రి క్రీడా అకాడమీ ప్రారంభానికి వస్తున్నట్లు తనకు గాని, పార్టీ నాయకులకు గాని సమాచారం లేదన్నారు.



బాణం ఎక్కు పెట్టిన మంత్రి అయ్యనపాత్రుడు, తుపాకీ గురిపెట్టిన ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, ప్రవీణ్‌కుమార్


విద్యార్థినుల నృత్యరూపకం

ఏలూరులో సోనోవిజన్ షోరూం ప్రారంభం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు అమీనాపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సోనోవిజన్ రెండో షోరూంను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే బడేటిబుజ్జిలు ప్రారంభించారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సోనోవిజన్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 34 షోరూంలను నిర్వహిస్తూ వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలను అందిస్తుందన్నారు. ఏలూరు, నరసాపురం ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి, సంస్థ నిర్వాహకుడు భాస్కర్ మూర్తి పాల్గొన్నారు. లక్కీడ్రాను మంత్రి తీశారు. మొదటి బహుమతిగా మారుతీ ఆల్టో కారును వి.నాగబాబు (బూరాయిగూడెం), రెండో బహుమతిగా ఎల్ఈడీ టీవీని కె.పి.మోహన్ (శనివారపుపేట), మూడో బహుమతిగా రిఫ్రిజిరేటర్‌ను ఎ.ప్రమోద్ (ఏలూరు), నాలుగో బహుమతిగా వాషింగ్ మెషిన్‌ను బి.డేవిడ్‌రాజు (పోతునూరు)లు గెలుచుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.


నూతన షోరూంను సందర్శించిన మంత్రి పుల్లారావు, ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే బడేటి బుజ్జి

ఏడీగా చేసింది 17 రోజులే!

✦ ఆ సమయంలోనే అన్నీ సర్దేసిన గణేశ్వరరావు
✦ ఆయన సన్నిహితులపైనా సిట్ ఆరా

న్యూస్‌టుడే - వన్‌టౌన్

భూదస్త్రాల తారుమారు వ్యవహారంలో పోలీసులకు పట్టుబడ్డ సర్వే శాఖ ఇన్‌స్పెక్టర్ జి.ఎల్.గణేశ్వరరావు విశాఖ జిల్లాలో సహాయ సంచాలకునిగా కేవలం 17 రోజులే.. అదీ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. ఆ సమయంలోనే చేయాల్సిందంతా చేసేసినట్టు స్పష్టమవుతోంది. విజయనగరం జిల్లా నుంచి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్‌గా 2005లో జిల్లా సర్వేశాఖకు గణేశ్వరరావు బదిలీపై వచ్చారు. తొలుత పాడేరు, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ల వ్యవహారాలను పర్యవేక్షించారు. కానీ.. కీలక మండలాలున్న విశాఖ డివిజన్‌పైనే దృష్టి కేంద్రీకరించినట్టు చెబుతున్నారు. 2005 డిసెంబరులో నాటి సర్వేశాఖ సహాయ సంచాలకుడు కె.వెంకటేశ్వరరావుకు బదిలీ అయింది. సహాయ సంచాలకుని హోదాలో ఉన్న అధికారిని మాత్రమే ఏడీగా నియమించాల్సి ఉంది. అప్పట్లో విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి అండదండలతో సర్వేశాఖ సంచాలకునిపై ఒత్తిడి తెచ్చి విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి సహాయ సంచాలకునిగా గణేశ్వరరావు నియామకపత్రం తెచ్చుకున్నారు. 2005 డిసెంబరు 10న ఆయన ఇన్‌ఛార్జి ఏడీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటికే పలు ఆరోపణలు ఉండడం, కీలకమైన విశాఖ జిల్లా బాధ్యతలను ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారికి అప్పగించడమేమిటంటూ ఆరోపణలు రావటంతో 17 రోజులకే ప్రభుత్వం తప్పించింది. 2005 డిసెంబరు 26న సర్వేశాఖ ఏడీగా వెంకటేశ్వరరావును నియమించింది. ఆ తరువాత గణేశ్వరరావు సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్‌గా 2009 వరకు చేశారు. ఆ తరువాత విజయనగరం జిల్లాకు బదిలీ అయింది. ఇక్కడికి వచ్చేందుకు ప్రయత్నించినా సఫలం కాలేకపోయారు. విశాఖలోనే మకాం వేసి కార్యకలాపాలు సాగించారు. గ్రామీణ మండల తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బందితో పరిచయాలు పెంచుకొని పట్టాదారు పాసుపుస్తకాలు, ఇతరత్రా సామగ్రిని సొంతం చేసుకొని చక్రం తిప్పారు. మండలాలు, సర్వే సంఖ్యల వారీగా ప్రభుత్వ భూముల వివరాలను గతంలో పని చేసినపుడే సంగ్రహించి ఆ తరువాత కథ నడిపించారు. డిప్యూటీ సర్వేయర్‌గా విధుల్లో చేరిన గణేశ్వరరావు సహాయ సంచాలకునిగా పదోన్నతి పొందనున్న తరుణంలో అక్రమాలు వెలుగులోకొచ్చాయి.

సర్వేశాఖలో కలవరం

గణేశ్వరరావు అరెస్టుతో సర్వేశాఖలో తీవ్ర కలకలం రేగుతోంది. ఆయన కలెక్టరేట్ నుంచే చక్రం తిప్పాడని పోలీసు విచారణలో వెల్లడైంది. వాస్తవానికి ద్వారకానగర్‌లో కార్యాలయం ఏర్పాటు చేసుకున్న గణేశ్వరరావుకు పలువురు సర్వేయర్లతో సత్సంబంధాలున్నాయి. వారితో పాటు తహసిల్దార్లు, కొంతమంది రెవెన్యూ ఉద్యోగులను మచ్చిక చేసుకొని తన వ్యూహం అమలు చేశాడు. ఇవన్నీ ఒక్కొక్కటిగా పోలీసు విచారణలో బహిర్గతమవుతున్నాయి. నాడు గణేశ్వరరావుతో అంటకాగిన వారిపైనా సిట్ ఆరా తీస్తోంది. ఆయనకు ఎవరెవరు ఏ స్థాయిలో సహకారం అందించారో పరిశోధిస్తోంది. భూ దస్త్రాల తారుమారు, మాయం తదితర వ్యవహారాలను ఒక్క రెవెన్యూ ఉద్యోగులే చేయలేరు. సర్వేయర్లు, ఛైన్‌మెన్ల సహకారం ఉండాలి. సర్వేయర్లలో కాస్త పలుకుబడి ఉన్న వారంతా నగరానికి ఆనుకొని ఉన్న కీలక మండలాల్లోనే తిష్ట వేశారు. కొంతమంది ఛైన్‌మెన్లు ఏళ్ల తరబడి కీలక మండలాల్లోనే పనిచేస్తున్నా వారికి బదిలీలు లేవు. ఇలాంటివారంతా ప్రభుత్వ భూములపై పట్టు సాధించి అవసరమైన సమయాల్లో అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారు.

భూ సంతర్పణ!

(మొదటి పేజీ తరువాయి) రిజిస్టర్లోకి రావడానికి గణేశ్వరరావుకు ప్రమేయం ఉందా? అన్న అనుమానంతో మరింత లోతుగా ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. గణేశ్వరరావు కుమారుడికి స్నేహితురాలైన ఓ యువతి తల్లిదండ్రులుగా వారిని గుర్తించారు.

నానా తంటాలు...: 1బి రిజిస్టర్లలో పేర్ల వద్ద చిరునామాలన్నీ గందరగోళంగా ఉన్నాయి. ఉద్దేశపూర్వకంగానే వారి చిరునామాలు దొరకని విధంగా అరకొరగా రాసినట్టు తెలుతోంది. 1బి రిజిస్టర్‌లో ఫొటో తప్పనిసరి. వీటిని ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేలా ఏళ్లనాటి ఫొటోల్ని అతికించారు. పోలీసులు వాటిని చూపించి అడిగినా ఎవరూ గుర్తుపట్టలేకపోతున్నారు. అయినా పట్టు విడవని ఆరిలోవ పోలీసులు.. గణేశ్వరరావుకు పరిచయస్తులై ఉంటారన్న కోణంలో దృష్టి సారించారు. తద్వారా కీలక ఆధారాలు సంపాదించారు. గణేశ్వరరావు, అతని కుమారుల సెల్‌ఫోన్ల నుంచి వెళ్లిన కాల్స్ ఆధారంగా కూపీలాగగా ఆ రూ. 160 కోట్ల విలువైన భూముల గుట్టు రట్టైంది. వాటిని తమ పేర్ల మీద రాయించుకున్న వారిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తే మరిన్ని వివరాలు లభ్యమవుతాయని భావిస్తున్నారు. ఈ వ్యవహారంలో పూర్వ తహసిల్దారు మజ్జి శంకరరావు హస్తం కూడా ఉన్నట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. ఆయన హయాంలోనే ఇదంతా జరగడం గమనార్హం.

కస్టడీకి గణేశ్వరరావు..: సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావును తమ కస్టడీకి తీసుకోవడానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. గురువారం కోర్టులో పత్రాలు దాఖలు చేయనున్నారు. కస్టడీలోకి తీసుకున్న అనంతరం గణేశ్వరరావు నుంచి మరిన్ని వివరాలు తెలియడానికి అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

తోడు దొంగలు

(మొదటి పేజీ తరువాయి) గణేశ్వరరావు డ్రైవరుగా చేరాడు. ఒంటరిగా ఉండడంతో ఎక్కువ సమయం గణేశ్వరరావుతోనే ఉండేవాడు. అతని కార్యకలాపాలు చక్కబెట్టడంలో సహకరించేవాడు.

చంద్రశేఖర్ పేరిట 3.72 ఎకరాలు..

గణేశ్వరరావు తన భూ అక్రమాల్ని కొనసాగించడానికి ఎవరినీ వదల్లేదు. దామోదర చంద్రశేఖర్ పేరిట మధురవాడలో 1.40 ఎకరాలు, ఎండాడలో 1.62 ఎకరాలు, చంద్రశేఖర్ తండ్రి శ్రీరాములు పేరు మీద మధురవాడలో 70 సెంట్లు బదలాయించినట్టు తేలింది. వీటికి సంబంధించి 1బి రిజిస్టర్లలో వీరి పేర్లను చేర్చారు. న్యాయపరమైన ఇబ్బందులను పరిష్కరించుకునేందుకు చంద్రశేఖర్ హైకోర్టుకు కూడా వెళ్లాడు. ఈ వెనుక వ్యవహారం మొత్తం గణేశ్వరరావే నడిపించినట్లు పోలీసుల దర్యాప్తులో ప్రాథమికంగా నిర్ధరణ అయింది.

నిందితుడి అరెస్టు..: చంద్రశేఖర్‌ను బుధవారం అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని వివిధ అంశాలపై ప్రశ్నించి అక్రమాల తాలూకూ వివరాల్ని నిర్ధరించుకున్నారు. అతని చేతిరాతను, 1బి రిజిస్టర్లలో ఉన్న చేతిరాతను పోల్చి చూసి అతను నేరం చేసినట్లు గుర్తించారు. తప్పు చేసిన విషయాన్ని అతను కూడా అంగీకరించాడు. గణేశ్వరరావు సూచనల మేరకే రికార్డుల్లో పేర్లు నమోదు చేసినట్లు సిట్ అధికారులకు వివరించాడు. ఆ భూములు తన పేరు మీదకు రాయించుకోవడానికి ప్రయత్నాలు చేసిన విషయం వాస్తవమేనని కూడా అంగీకరించాడు. దీంతో కేసు దర్యాప్తు చేస్తున్న ఏసీపీ రామచంద్రరావు అతడిని అరెస్టు చేశారు.

వార్డులు 81

(మొదటి పేజీ తరువాయి) అందులో పేర్కొన్నారు. మహా విశాఖ నగర పాలక సంస్థలో భీమిలి, అనకాపల్లి పురపాలకసంఘాలు, పది పంచాయతీలను విలీనం చేస్తూ నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ ప్రక్రియను సవాల్ చేస్తూ భీమిలి పరిసర పంచాయతీల నుంచి కొంతమంది కోర్టుకెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో ఆ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు కాపులుప్పాడ, చేపలుప్పాడ, జేవీ అగ్రహారం, నిడిగట్టు, నగరపాలెం పంచాయతీలకు యంత్రాంగం ఎన్నికలు నిర్వహించింది. నాటి నుంచి జీవీఎంసీ వార్డుల విభజన, ఎన్నికల నిర్వహణ అంశాలను ప్రభుత్వం పక్కనపెట్టింది. వార్డుల సంఖ్యలను పెంచుతూ తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది.

కోర్టు కేసుతో ఇబ్బంది...!

✦ రెండేళ్ల క్రితం భీమునిపట్నం పురపాలకసంఘాన్ని జీవీఎంసీలో విలీనం చేయవద్దని కోరుతూ ఓ వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం అది విచారణలోనే ఉంది. ప్రభుత్వం తాజాగా ఇచ్చిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉండే అవకాశాలున్నాయి.

✦ కనెక్టివిటీ లేకుండా...! జీవీఎంసీలోకి భీమునిపట్నం పురపాలక సంఘాన్ని కలపాలంటే కచ్చితంగా కనెక్టివిటీ ఉండాల్సిందే. ఆ మేరకు గతంలో ప్రభుత్వం కాపులుప్పాడ, చేపలుప్పాడ, నిడిగట్టు, నగరపాలెం, జేవీ అగ్రహారం పంచాయతీలను కలిపింది. ప్రస్తుతం వాటిని పక్కన పెట్టింది. దీంతో భీమిలికి, విశాఖ నగరానికి సంబంధం తెగిపోయింది. కనెక్టివిటీ లేకుండా వార్డుల విభజన ప్రక్రియ జరిగే అవకాశం లేదని, ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని అదనపు కమిషనర్ (జనరల్) జీవీవీఎస్ మూర్తి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

వార్డుల విభజనకు సన్నద్ధం...!

ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు వార్డుల విభజనను జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు ప్రారంభించనున్నారు. సవ్యదిశలో (క్లాక్‌వైజ్) ప్రారంభించాల్సి ఉంది. దీని ప్రకారం భీమిలి వద్ద మొదటి వార్డు, తిరిగి దానికి సమీపంలో 81వ వార్డు ఉంటుంది. దాదాపు 45 రోజుల వ్యవధిలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంది. ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి.. నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఆ తరువాత ప్రభుత్వానికి నివేదిస్తారు. అనంతరం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టనుంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే వచ్చే డిసెంబరులోనే జీవీఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

ఇదీ చరిత్ర

✦ 50 వార్డులతో ఉన్న విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం 2005లో మహా విశాఖ నగరపాలకసంస్థగా మార్చింది. వార్డులను 72కు పెంచింది. 2007లో ఎన్నికలు నిర్వహించింది.

✦ 2012 ఫిబ్రవరి 12న పాలకవర్గం గడువు ముగిసింది. అప్పట్నుంచి జీవీఎంసీ ప్రత్యేకాధికారి పాలనలోకి వెళ్లింది.

✦ 2012 ఏప్రిల్ 16న అనకాపల్లి, భీమిలి మున్సిపాలిటీలను జీవీఎంసీలో విలీనం చేయడానికి పాలకవర్గం ఆమోదం తెలిపింది. తీర్మానాన్ని కలెక్టర్‌కు అందజేసింది.

✦ 2013 ఏప్రిల్ 25న కె.నగరపాలెం, చేపలుప్పాడ, జేవీ అగ్రహారం, సలాపువానిపాలెం, వల్లూరు, కాపులుప్పాడ, నిడిగట్టు, తాడి, రాజుపాలెం, కొప్పాక పంచాయతీల విలీనానికి ఆయా పంచాయతీలలో తీర్మానం చేసి కలెక్టర్‌కు అందజేశారు.

✦ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ అభ్యర్థన మేరకు జులై 30, 2013న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి పది పంచాయతీల గుర్తింపు రద్దు (డీనోటిఫై) చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

✦ జూలై 30, 2013న మహా విశాఖ నగరపాలక సంస్థలో భీమిలి, అనకాపల్లి పురపాలకసంఘాలు సహా పది పంచాతీలను విలీనం చేస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

ఫ్యాన్సీ నంబరుపై మోజు తగ్గింది

మాధవధార, న్యూస్‌టుడే

వేలం వేసే నంబర్లు- ధరలు

0009	- రూ. 50 వేలు,
0666, 0777, 0888	- రూ. 30 వేలు
0444, 0567, 0786	- రూ. 20 వేలు
0818, 0909, 1188, 124, 1314, 1818, 1899, 2277, 2772	- రూ. 10 వేలు



ఆర్టీఏ అధికారులు ఆన్‌లైన్‌లో బ్లాక్ చేసిన ఫ్యాన్సీ నంబర్లకు బుధవారం నిర్వహించి వేలం పాటకు పెద్దగా స్పందన రాలేదు. 15 ఫ్యాన్సీ నంబర్లకు వేలం వేస్తే కేవలం నాలుగు నంబర్లకే వాహనదారులు పోటీ పడ్డారు. మిగతా నంబర్లకు ఒక్కో దరఖాస్తు మాత్రమే రావడంతో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కేటాయించారు. రెండు నంబర్లకు మాత్రమే అధిక ధర లభించింది. వేలంలో రూ. 20 వేలు, రూ. 30 వేల విలువైన నంబర్లు ఉన్నప్పటికీ రూ. 10 వేల విలువైన నంబర్లకే వాహనదారులు పోటీపడటం గమనార్హం.

వేలం పాటకు నామమాత్రపు స్పందన

- ఏపీ 31 డీఎఫ్ సిరీస్‌లో వచ్చిన నంబరు 0789ను రూ. 1.50 లక్షలకు ఓ వ్యక్తి బిడ్ వేసి దక్కించుకున్నారు. ఈ నంబరుకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 10 వేలు.
- సింగిల్ నంబరు 0006ను రూ. 1.41 లక్షలకు ఓ వ్యక్తి దక్కించుకున్నారు. దీనికి ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 10 వేలు. వీటితో పాటు 0333ను రూ. 38,300, 0111ను రూ. 16 వేలకు దక్కించుకున్నారు.
- ఆఫ్‌లైన్ సిరీస్‌లో బుధవారం వచ్చిన ఏపీ 31 డీటీ 7999 నంబరును రూ. 1,05,800లకు ఓ వ్యక్తి బిడ్ వేసి దక్కించుకున్నాడు. ఈ నంబరుకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 5 వేలు మాత్రమే.



నంబర్లకు చలానా చెల్లించేందుకు వేచి ఉన్న వాహనదారులు

తగ్గిన ఆసక్తి

ఆన్‌లైన్ విధానం ప్రారంభమైన ఏడాదిన్నర తర్వాత... సిరీస్‌లో మిగిలిపోయిన ఫ్యాన్సీ నంబర్లకు ఇప్పుడు వేలం వేయడంతోనే వాహనదారులు పెద్దగా ఆసక్తి చూపించలేదు. గత నెల రోజులుగా ఆన్‌లైన్‌లో వాహనాలు కొనుగోలు చేసిన వారు తమకు కావాల్సిన నంబర్లను ఆన్‌లైన్ సిరీస్‌లోనే కేటాయించడంతో చాలామంది షోరూం వద్దనే కావాల్సిన నంబర్లను తీసుకుంటున్నారు.

ఇప్పుడు వేలానికి వస్తున్న వారిలో చాలా మంది రూ. 5 వేల విలువైన నంబర్ల కోసమే వేచి చూస్తున్నారు. ప్రస్తుతానికి ఈ నంబర్ల కేటాయింపు లేదు. కేవలం రూ.10 వేలు, రూ. 20 వేలు, రూ.30 వేలు, రూ.50 వేల నంబర్లను మాత్రమే వేలం వేస్తున్నారు.

నేడూ వేలం పాటలు

విశాఖ డీటీసీ కార్యాలయంలో, గాజువాక, అనకాపల్లి రవాణా శాఖ కార్యాలయాల్లో గురువారం కూడా 16 ఫ్యాన్సీ నంబర్లను వేలం వేయనున్నట్లు రవాణాశాఖ అధికారులు తెలిపారు. డీటీసీ కార్యాలయంలో ఏపీ 31 డీఎఫ్, గాజువాకలో ఏపీ 31డీహెచ్, అనకాపల్లిలో ఏపీ 31 డీజీ సిరీస్‌లో నంబర్లను వేలం వేస్తామని తెలిపారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థకు అవార్డు



అవార్డు అందుకుంటున్న సి.వి.ఎన్.దాసు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ సమీపంలో పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి సంస్థకు స్వచ్ఛత అవార్డు లభించింది. ముంబయిలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఇన్‌ఛార్జి సి.వి.ఎన్.దాసు అందుకున్నారు. జులైలో తమ సంస్థ పాటించిన స్వచ్ఛతా పక్షోత్సవాలకు, రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఖైదీల జీవనగతులు బాగుపడేలా ఉద్యానవనాలు, ఆట స్థలాలు నిర్మించినందుకు ఈ అవార్డు ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నగేష్, సభ్యుడు మహేష్ పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

వినియోగదారుల సౌలభ్యం కోసం రాత్రిబజార్లు



రైతుబజారును ప్రారంభిస్తున్న జేసీ సృజన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వినియోగదారుల సౌలభ్యం కోసం రైతుబజార్లను రెండు పూటలా నిర్వహిస్తున్నామని జె.సి. సృజన తెలిపారు. పెదవాల్తేరు రైతుబజారులో రాత్రి అమ్మకాలను ఆమె ప్రారంభించారు. నగరంలో ఒక్క మర్రిపాలెం తప్ప మిగతావన్నీ రాత్రి బజారులేనన్నారు. మొబైల్ రైతుబజార్లు సరిగా తిరగడం లేదని కొందరు జేసీ దృష్టికి తీసుకురాగా.. వాటిపైనా దృష్టిపెడతామన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డీడీ సుధాకర్, ఏడీఎం కాళేశ్వరరావు, ఎస్టేట్ అధికారి నలమహారాజు, మర్రిపాలెం ఎస్టేట్ అధికారి ప్రసాద్, వినియోగదారుల ఫోరం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

అదనపు కమిషనర్‌కు బదిలీ



మోహన్‌రావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీలో అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) మోహన్‌రావుకు బదిలీ అయ్యింది. ఆయన మాతృసంస్థ ఖజానా శాఖకు అదనపు సంచాలకునిగా బదిలీ అయ్యారు. త్వరలో ఆయనకు రాష్ట్ర సంచాలకునిగా పదోన్నతి వచ్చే అవకాశాలున్నాయి. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి ఉప కమిషనర్(రెవెన్యూ) వారా రవీంద్ర కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ హరినారాయణన్ ఆదేశాలిచ్చారు.

రేపు భాషాపండితుల రీకౌన్సెలింగ్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జిల్లాలో పనిచేస్తున్న తెలుగు, హిందీ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల రీకౌన్సెలింగ్ ఈ నెల 18 శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి జి. నాగమణి తెలిపారు. బదిలీలకు దరఖాస్తు చేసుకున్న తెలుగు భాషా పండితులు మధ్యాహ్నం ఒంటిగంటకు, హిందీ, వ్యాయామ ఉపాధ్యాయులు మధ్యాహ్నం 3 గంటలకు విద్యాశాఖాధికారి కార్యాలయానికి హాజరు కావాలన్నారు.

ఆదర్శ వివాహానికి చేయూత

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: తగరపువలసకి చెందిన కనకమహాలక్ష్మీ, సూర్యారావు ఇద్దరూ దివ్యాంగులే.. ఇద్దరివీ నిరుపేద కుటుంబాలే. వీరికి వివాహం జరిపించాలని పెద్దలు నిర్ణయించారు. పెళ్లికి ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారడంతో సహాయం అందించాలని ఆయా కుటుంబాలు ఎంవీపీకాలనీలోని జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి దరఖాస్తు చేసుకున్నాయి. దీంతో సంఘం పెద్దల అంగీకారంతో బుధవారం ఉదయం ఎంవీపీ కాలనీ సెక్టారు-4లోని వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మండపంలో కనకమహాలక్ష్మీ, సూర్యారావుల వివాహాన్ని వైభవంగా జరిపించారు. సంఘం పెద్దలు పూర్తి ఖర్చుతో వివాహాన్ని జరిపింది. వధూవరులకు నూతన వస్త్రాలతో పాటు పెండ్లి విందును కూడా ఏర్పాటు చేశారు.

ఆ 'నందోత్సవం'...

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : నంద మహారాజు తనకు కుమారుడు పుట్టాడనే ఆనందంతో జరిపే నందోత్సవం హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఎంవీపీకాలనీ ఆళ్వార్‌దాస్ మైదానంలో బుధవారం సాయంత్రం నుంచి హరేకృష్ణమూవ్‌మెంట్ అధ్యక్షుడు నిష్కించిన భక్తదాస నేతృత్వంలో ప్రత్యేక పూజలు జరిపారు. బలరామకృష్ణులకు మహా అభిషేకం కన్నుల పండువగా సాగింది. డి.ఆర్.ఎం. ముకుల్ శరణ్ మాతూర్, ఎన్.ఎస్.టి.ఎల్. డైరెక్టర్ నందగోపాల్, సెంచూరియన్ వర్సిటీ వీసీ ఆచార్య రాజు, గీతం వర్సిటీ ప్రొ వీసీ శివరామకృష్ణ, బ్రాండిక్స్ ఇండియా డైరెక్టర్ దొరస్వామి తదితరులు బలరామకృష్ణులను దర్శించుకున్నారు. మహాప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.



పూలతో అభిషేకం చేస్తున్న స్వామీజీ



ఇస్కాన్ మందిరంలో రాధాకృష్ణులు



రాధాకృష్ణులకు మహా నైవేద్యం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇస్కాన్ మందిరంలో ఈ నెల 13 నుంచి ఘనంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. మందిరంలోని రాధాకృష్ణులు, సుభద్రబలరాంల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలతో పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. మహోత్సవాల్లో సేవలందించినవారిని ఇస్కాన్ అధ్యక్షుడు సాంబాదాస్, మాతాజీనితాయిసేవిని, ఆధ్యాత్మిక నిపుణులు ఎం.వి.రాజశేఖర్ తదితరులు అభినందించారు.

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs



టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్థీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
  ✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
  ✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: *12 సెప్టెంబరు*

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. (మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15 సెప్టెంబరు*

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్ ఫిజిస్ట్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15 సెప్టెంబరు*

వెబ్‌సైట్: www.tspsc.gov.in

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: www.anu.ac.in

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: *29 ఆగస్టు*

✪ **వెబ్‌సైట్: www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: www.iimv.ac.in

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):



37. I. ✔ II. ✔

Both I and II follows.


38. I. ✔ II. ✕

Only I follows.

39. I. ✕ II. ✕

Neither I nor II follows.

40.



I. ✕ II. ✔

Only II follows.

41. 8×20 men $= 8 \times 32$ women

$\Rightarrow$ 5 men = 8 women

5 men + 8 women = 16 women

$M_1D_1 = M_2D_2$

$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$

$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square

$= \sqrt{1024} = 32$ cm.

$\therefore$ Length of rectangle

$= 2 \times 32 = 64$ cm.

Breadth of rectangle $= 32 - 12 = 20$ cm.

$\therefore$ Required ratio $= 64 : 20 = 16 : 5$

43. $x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220$

$\Rightarrow 5x + 20 = 220 \Rightarrow x = 40$

Second lowest number of different set

$= 2 \times 40 - 37 = 43$

$\therefore$ Required sum

$= 42 + 43 + 44 + 45 + 46 = 220$

44. Bus fare = Rs. 420

Train fare $= 2 \times 420 \times \frac{3}{4} =$ Rs. 630

$\therefore$ Required total fare

= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. $(840 + 2520)$

= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph

Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph

$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph

$\therefore$ Average speed of car and jeep together

$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings

$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4} =$ Rs. 290

47. Amount earned by Rahul and Naveen

$= 180 + 260 + 340 + 160 =$ Rs. 940

48. Naveen's total earnings on Wednesday

$= 420 + 120 =$ Rs. 540

49. Required difference $= 240 - 200 =$ Rs. 40

50. Required ratio $= 360 : 120 : 160$

$= 9 : 3 : 4$

51. It is obvious from the table.

52. Percentage increase in 2006

$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference

$= (14.5 - 6.6) \times 1000 =$ Rs. 7900

54. Total monthly rent at Virar over the years

$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$

= Rs. 21900

$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$

$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$

$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$

$\Rightarrow (x - 3)(5x - 3) = 0$

$\therefore x = 3$ or $\frac{3}{5}$

II. $20y^2 - 13y + 2 = 0$

$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$

$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$

$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$

$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$

Clearly, $x > y$

57. I. $x^3 = 878 + 453 = 1331$

$\therefore x = \sqrt[3]{1331} = 11$

II. $y^2 = 82 + 39 = 121$

$\therefore y = \sqrt{121} = \pm 11$

$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$

$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$

II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$

$\therefore x = y$

59. I. $9x - 4x = 54.55 + 15.45$

$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$

II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$

$\Rightarrow y + 155 = 169$

$\Rightarrow y = 169 - 155 = 14$

$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$

$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$

$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$

$\Rightarrow (x + 5)(x + 6) = 0$

$\therefore x = -5$ or -6

II. $y^2 + 7y + 12 = 0$

$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$

$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$

$\Rightarrow (y + 3)(y + 4) = 0$

$\therefore y = -3$ or -4

Clearly, $x < y$

61. The pattern of the number series is :

$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$

$46 \times 2 + 6 = 98$

$98 \times 2 + 6 = 202$

$202 \times 2 + 6 = 404 + 6 =$ 410

62. The pattern of the number series is :

$210 - 1^3 = 209$

$209 + 2^2 = 213$

$213 - 3^3 = 186$

$186 + 4^2 = 202$

$202 - 5^3 = 202 - 125 =$ 77

63. (5) The pattern of the number series is :

$27 + 11 = 38$

$38 + 33 = 71$

$71 + 55 = 126$

$126 + 77 = 203$

$203 + 99 =$ 302

64. (3) The pattern of the number series is :

$435 - 9 \times 9 = 354$

$354 - 9 \times 8 = 282$

$282 - 9 \times 7 = 219$

$219 - 9 \times 6 = 165$

$165 - 9 \times 5 =$ 120

65. (3) The pattern of the number series is :

$4 + 14^2 = 4 + 196 = 200$

$200 + 13^2 = 200 + 169 = 369$

$369 + 12^2 = 369 + 144 = 513$

$513 + 11^2 = 513 + 121 = 634$

$634 + 10^2 = 634 + 100 =$ 734

Calculations (66 – 70):

$\therefore 25\% = 75$

$\therefore 100\% = \frac{75}{25} \times 100 = 300$

$\therefore$ Total females = 300

Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$

Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$

Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$

Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$

Bio-technology = 75

Total males $= 700 - 300 = 400$

Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$

Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$

Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$

Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$

Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$

$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio $= 120 : 105 = 8 : 7$

68. Required difference

$= 72 + 48 - 60 - 45 = 15$

69. Civil Engineering + Computer Science :

Total students $= 105 + 15 + 120 + 60 = 300$

Male students = 180

$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average

$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? $= 466 + 765 - 212 = 1019$

$\therefore$ Required answer = 1020

72. ? $= \frac{150 \times 150}{100} + 150$

$= 225 + 150 = 375$

73. ? $= \frac{300 \times 750}{1000} - 1400$

$= 2250 - 1400 = 850$

74. ? $= 51 - 34 + 21 = 38$

$\therefore$ Required answer = 40

75. ? $= \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$

$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch

$= \frac{100}{100 - \text{loss\%}} \times$ S.P.

= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200

$\therefore$ Required S.P. of wrist watch =

Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$

= Rs. 4000

77. Fifth number

$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.

$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$

$\Rightarrow x + 245 = 325$

$\Rightarrow x = 325 - 245 = 80$

79. $x + 4x + 5x + 60 = 360"$

$\Rightarrow 10x = 300° \Rightarrow x = 30$

$\therefore$ Required difference $= 5x - x$

$= 4x = 4 \times 30 = 120"$

80. On dividing 1740 by 88,

the remainder = 68

$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

Send your feedback to

pratibhadesk@eenadu.net



హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

– ఎమర్సన్



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

పదసంపద!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!

ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.



- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.

కథ



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపిరాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.


నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

– గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!





టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

– జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

– అంజి, చాడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?

1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం


చిలిపి ప్రశ్న



రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

– ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

– ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?







ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! ఏది భిన్నం: C జతపరచండి: 1.సి 2.డి 3.బి 4.ఎ ఎవరు నేను: Problem

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: జగన్మోహిని (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమ ఘుమలు 'చెనా బీట్‌రూట్ మసాలా', మీచేతి వంట 'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ', జస్ట్ ఎ మినిట్ 'క్యాబేజ్ శాండ్‌విచ్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్-2(రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – పాలకాయలు, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – ఆహాతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగల బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ పకోడి, సా.5.15: స్నాక్స్ – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

(SVBC) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

(భక్తి TV) **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

(జీ తెలుగు) **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

(మా) **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

(GEMINI) **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

సింహగిరిపై రేపు సామూహిక వ్రతాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని సింహగిరిపై పెద్ద ఎత్తున సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. గతవారం భక్తులు భారీగా రావడంతో నృసింహమండపం చాల్లేదు. దీంతో వ్రతాలను రెండు విడతలుగా నిర్వహించారు. ఈసారి వ్రతాల్లో పాల్గొనేందుకు సమారు 1500 మంది భక్తులు రానున్నట్లు అధికారుల అంచనా. ఇంతమందికి నృసింహవనం సరిపోనందున మాడవీధిలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. వ్రతాలు పూర్తయ్యాక భక్తులకు ఉచితంగా రవికె పసుపు కుంకుమ, పూజా సామాగ్రి అందజేస్తారు.

తెరపై ఈనాడు

నేనే రాజు నేనే మంత్రి: శారద, శ్రీరామ, జోతి, విమాక్స్-2, శ్రీకన్య, ఊర్వశి (10.30, 5.55), ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 6.50, 9.50
జయ జానకి నాయక: శ్రీవెంకటేశ్వర, రమాదేవి 11.00, 6.30, శరత్, కామేశ్వరి 11.00, 2.30, విమాక్స్-1, శ్రీలక్ష్మినరసింహ స్క్రీన్-1
లై: వెంకటేశ్వర, సంగం, కామేశ్వరి 6.15, 9.45; మెలోడి 11.00, లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
TOILET EK PREM KATHA : 2.30, 10.00 : రమాదేవి
నక్షత్రం: విమాక్స్ 3 2.30, 9.45
దర్శకుడు : విమాక్స్-3 11.00, 6.15
ఫిదా : జగదాంబ, కిన్నెర, ఎస్టీబీఎల్ సినీ వరల్డ్ స్క్రీన్-2, ఊర్వశి (1.45, 8.45)
గుంటూరోడు: శ్రీకాంతి
గౌతమ్‌నంద: మెలోడి 2.30, 6.30, 9.45, పరమేశ్వరి పిక్చర్ పేలస్,
నిన్నుకోరి : గోకుల్

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 85; డ్రెస్డ్: 140; స్కిన్‌లెస్: 150.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 73; లైవ్: 87; డ్రెస్డ్: 122; స్కిన్‌లెస్: 144.
(కిలోకి – రూపాయలలో)

విద్యుదాఘాతంతో బాలుడి మృతి

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురై ఓ బాలుడు మృతిచెందిన సంఘటన బుధవారం పెందుర్తిలో చోటు చేసుకుంది. పెందుర్తి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా బొబ్బిలి ప్రాంతానికి చెందిన బెజ్జిపురపు వెంకట్ కుటుంబసభ్యులతో పెందుర్తి మహిళా సమాఖ్య భవనం ఎదురుగా మన్నా ఫుడ్స్ దుకాణంలో పని చేస్తున్నాడు. అతని కుమారుడు గణేశ్ (16) బుధవారం సాయంత్రం దుకాణం మేడపైకి వెళ్లాడు. అక్కడ విద్యుత్తు తీగలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు ఆటోలో గోపాలపట్నంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ గణేశ్‌ను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధరించారు. పెందుర్తి సీఐ జె. మురళి ఆధ్వర్యంలో ఎస్ఐ స్వామినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను తగ్గిద్దాం!

వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట భద్రత ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖ జిల్లా భద్రత కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆర్అండ్‌బీ, జీవీఎంసీ, జాతీయ రహదారులు, రవాణాశాఖ, పోలీసు, పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాలను నియంత్రించాలని ఆదేశించారు. రహదారుల పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులకు కనిపించేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పీవీసీ స్పీడ్‌బ్రేకర్లు, సైన్ బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. పట్టణాల్లో వాహనాల కోసం 'పెడస్ట్రియల్ పార్కింగ్' ఏర్పాటు చేయాలని, స్టిక్కర్లు, రోడ్డు మార్కింగ్ వేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ధాబాల పక్కన నిలిపి ఉంచే వాహనాలపై కేసులు నమోదు పెట్టాలని తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగే చోట్ల క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రులకు తరలించేలా, 108 వాహనాలు సత్వరమే చేరుకొనేలా చూడాలని ట్రామాకేర్ నోడల్ అధికారి డాక్టర్ వరప్రసాద్‌ను కలెక్టర్ ఆదేశించారు. రహదారులకు సమీపంలో ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల వివరాలను సేకరించాలని, పోలీసు స్టేషన్లలో వివరాల బోర్డులను పెట్టాలని కలెక్టర్ సూచించారు. కమిటీ సభ్యుడు బాలసతీష్ మాట్లాడుతూ రహదారుల ప్రమాదాల నివారణలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, దీని కోసం ట్రాఫిక్ విధుల నిర్వహణలో ఎంపిక చేసిన వారికి అవగాహన కల్పించాలన్నారు. డీటీసీ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటివరకూ 16,116 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సమీక్షలో ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, అదనపు సీపీ ఫకీరప్ప, అదనపు డీసీపీ (ట్రాఫిక్) మహేంద్రపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, చిత్రంలో ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, అదనపు సీపీ ఫకీరప్ప తదితరులు

తిరుమలదర్శిని

వసతి: రూ.500: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 15 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.100:** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 15 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.50:** ఖాళీలు లేవు, శ్రీనివాసం (రూ. 200): అక్టోబరు 10 నుంచి డిసెంబరు 15 వరకు(అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), దర్శనం: రూ. 50: ఖాళీలు లేవు, రూ. 300 (శీఘ్రదర్శనం): ఆగస్టు 28 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 2, 5, 19, 23, 27, 29, 30, అక్టోబరు 1, 6, 7,8, 13, 14న తప్ప) ఖాళీలున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : .ఆగస్టు 19 నుంచి డిసెంబరు 15 వరకు గల సమాచారం మాత్రమే

కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం ఆగస్టు 20 నుంచి 30 వరకు ఖాళీలున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265

వెబ్‌సైట్: ttdsevaonline.com

నగరంలో ఈనాడు

✦ ఉదయం 10.45 గంటలకు వుడా పార్కులో "పరమానందయ్య శిష్యులు" చిత్రం ప్రారంభోత్సవం
✦ మధ్యాహ్నం 1 గంటకు మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులతో శంకర శాస్త్రి ముఖాముఖి
✦ సాయంత్రం 6 గంటలకు లలితానగర్ లలితపీఠంలో 'కవితా గోష్ఠి' కార్యక్రమం
✦ సాయంత్రం 6 గంటలకు ప్రేమసమాజం ఆడిటోరియంలో సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి

ఎలక్ట్రానిక్స్ డిప్లొమాకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాలాక్షినగర్‌లోని దయాల్బాగ్ దూరవిద్యా కేంద్రంలో నిర్వహిస్తున్న మూడేళ్ల డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెంటర్ ఇన్‌ఛార్జ్ తెన్నేటి రమాసీత తెలిపారు. 10వ తరగతి ఆపై విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉత్తీర్ణులైనవారు బీటెక్ ప్రథమ సంవత్సరంలో నేరుగా చేరేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దరఖాస్తులు విశాలాక్షినగర్‌లోని దయాల్బాగ్ దూరవిద్యాకేంద్రంలోగానీ, 9440590141 నంబరులోగాని పొందవచ్చని ఆమె తెలిపారు.

సెప్టెంబరు 8న ఏయూకు రానున్న ఎయిర్‌చీఫ్ మార్షల్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఎయిర్ చీఫ్ మార్షల్ బీరేంద్రసింగ్ ధనోవ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సెప్టెంబరు 8న సందర్శించనున్నారని ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు తెలిపారు. త్రివిధ దళాలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం అందిస్తున్న విద్యా వ్యవహారాల్లో భాగంగా ఆయన ఏయూను సందర్శిస్తారన్నారు. ఎయిర్ ఫోర్సుతో ఏయూ ఆరు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుందన్నారు. ఇటీవల తాను దిల్లీ పర్యటనలో ఎయిర్ చీఫ్ మార్షల్ బీరేంద్రసింగ్ ధనోవతో ప్రత్యేకంగా సమావేశమైనట్లు తెలిపారు.

వందకోట్ల జనాభాకు పైబడిన భారతదేశంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత అనే అంశాలు ఎంతో కీలకమైనవి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ నైసర్గిక స్వరూపాలు, సామాజిక వర్గాలు, ఆచార సంప్రదాయాలకు నెలవైన దేశంలో స్వచ్ఛభారత్ మిషన్‌తో పరిశుభ్ర దేశంగా మార్చాలని ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అలుపెరగని కృషి చేస్తోంది. ప్రజా భాగస్వామ్య వేదికైన 'మైగవ్' వెబ్‌సైట్ వేదికగా 'స్వచ్ఛథాన్ 1.0' పేరిట పారిశుద్ధ్యం, పరిశుభ్రత అనే అంశాలపై ప్రజల నుంచి ఆలోచనలు, ఆవిష్కరణలను కోరుతూ... కేంద్ర ప్రభుత్వ తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ పోటీ నిర్వహిస్తోంది.



ఒక్క ఆలోచన.. స్వచ్ఛత వైపు..

స్వచ్ఛభారత్ సాధనలో ప్రజా భాగస్వామ్యానికి ఆహ్వానం

మైగవ్ పోర్టల్‌లో నూతన ఆవిష్కరణల పోటీ

న్యూస్‌టుడే, అడివివరం

■ దేశంలో కోట్లాది మంది ప్రజలున్నారు. వీరిలో ఎందరో మేధావులు, నిపుణులు ఉన్నారు. కొందరు సాధారణ వ్యక్తుల్లో కూడా వినూత్నమైన, ప్రజలందరికీ ఉపయోగకరమైన ఆలోచనలు రావచ్చు. అలాంటి ఆలోచనలను ఆవిష్కరించేందుకు ఒక వేదిక లేకపోవడంతో అవి కార్యరూపం దాల్చడం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పౌరుల్లో దాగివున్న సృజనాత్మకతను, ఆలోచనా ధోరణులను వెలికితీసి ప్రజోపయోగానికి వినియోగించాలన్న ఉద్దేశంతో మైగవ్ పోర్టల్ ద్వారా ఇలాంటి ప్రజా భాగస్వామ్యాన్ని పలు అంశాలపై ఆహ్వానిస్తోంది. ఈ పోటీలో గెలుపొందిన వారి ఆలోచనలను దేశవ్యాప్తంగా అమలు చేయడంతో పాటు బహుమతులను కూడా కేంద్ర ప్రభుత్వం అందివ్వనుంది.

స్వచ్ఛథాన్... ప్రక్రియ ఇలా...

స్వచ్ఛథాన్ 1.0లో పాల్గొనేందుకు అంతర్జాతీయంగా ఎవరైనా అర్హులే. ఎంట్రీలను వ్యక్తిగతంగా, బృందాలుగా సమర్పించవచ్చు. ఒకవేళ బృందంగా పంపాలంటే గరిష్ఠంగా 10మంది సభ్యులకు మాత్రమే అవకాశం ఉంది. అన్ని వయసుల వారు ఈ పోటీలో పాల్గొనవచ్చు. ఈ పోటీ మూడు రౌండ్లలో జరుగుతుంది. తొలి రౌండ్‌లో అభ్యర్థులు మైగవ్ పోర్టల్ ద్వారా తమ ఎంట్రీలను సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది. ఎంట్రీలను ఆగస్టు 25వ తేదీలోగా వెబ్‌సైట్‌లో సబ్‌మిట్ చేయాలి. ఎంట్రీలను నిపుణులతో కూడిన ప్యానెల్ సమీక్షించి రెండో రౌండ్‌కు సిఫార్సు చేస్తారు. రెండో రౌండ్‌లోకి అడుగుపెట్టిన అభ్యర్థులు తాము సూచించిన పరిష్కారాలు, ఆలోచనలను నమూనా రూపంలో ప్రదర్శించాల్సి ఉంటుంది. ఆరు క్యాటగిరీలకు సంబంధించి ప్రతి విభాగం నుంచి 10 ఎంట్రీలను రెండో రౌండ్‌లో ఎంపిక చేస్తారు. ఇందులో ఎంపికయిన నమూనాలు మూడో రౌండ్‌లో సెప్టెంబరు 7వ తేదీన దిల్లీలో జరిగే కార్యక్రమంలో సంబంధిత వీడియో ప్రదర్శన, ప్రత్యక్ష ప్రదర్శనలను చూపించాలి. సెప్టెంబరు 8వ తేదీన తుది విజేతలను ప్రకటిస్తారు.

మరుగుదొడ్ల సాంకేతికత

దేశంలో వివిధ భౌగోళిక ప్రాంతాల్లోని ప్రజలు వినియోగించేందుకు అనుకూలమైన, స్థిరమైన, పర్యావరణ అనుకూలమైన మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన సాంకేతికతను ప్రభుత్వం అన్వేషిస్తోంది. దూర ప్రాంతాల్లో ఉండే ప్రజలు, కొండలు, రాతి ప్రాంతాల్లో నివసించే వారు, వరద ప్రాంతవాసులకు అనుకూలమైన మరుగుదొడ్ల నిర్మాణంపై దృష్టి సారించింది. ఆయా ప్రాంతాల్లో లభ్యమయ్యే వస్తువులతోనే నిర్మాణం జరిగేలా జాగ్రత్తలు తీసుకునేలా ఆలోచనలు ఉండాలి.

ప్రవర్తనలో మార్పునకు...

పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు విధానాలను పాటిస్తోంది. కోట్లాది మంది వివిధ ఆర్థిక, సామాజిక, భౌగోళిక వ్యత్యాసాలు గల ప్రజలున్న దేశంలో ప్రజల ప్రవర్తనా విధానంలో మార్పు తీసుకురావడం కత్తిమీద సాములా మారింది. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో ప్రజలు ఇళ్లలో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ బహిర్భూమి అలవాటు విడిచిపెట్టడం లేదు. ఈ నేపథ్యంలోనే మరుగుదొడ్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి... ప్రవర్తనలో మార్పు వచ్చే విధంగా.... సామాజిక ఆమోదయోగ్యమైన, బలవంతంకాని, తక్షణ ప్రభావం చూపే సలహాలు, సూచనలు, విధానాలు, సాంకేతికతలను ప్రభుత్వం కోరుతోంది. ఇందులో భాగంగా వివరణాత్మక సందేశం, చిత్రాలు, సాంకేతికత వంటి అంశాలతో కూడిన ఆలోచనలను ఆహ్వానిస్తోంది.



మైగవ్ పోర్టల్‌లో స్వచ్ఛథాన్ పోటీకి సంబంధించిన వివరాలు

పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ

స్వచ్ఛ విద్యాలయ పథకంలో భాగంగా దేశంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. పనివారు, నీటి లభ్యత తదితర కారణాలతో వీటి నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించి ప్రభావవంతమైన మరుగుదొడ్ల నిర్వహణ, నిర్వహణ సమయం తగ్గింపు, నిర్వహణ ఖర్చు తగ్గింపు అనే అంశాలకు సంబంధించిన ఆవిష్కరణలను ప్రభుత్వం ఆహ్వానించింది.

ఎలా పాల్గొనాలంటే...

1. ఈ పోటీలో పాల్గొనేందుకు తప్పనిసరిగా 'మైగవ్' వెబ్‌సైట్ ఖాతాదారుడై ఉండాలి. ఒకవేళ ఖాతా లేకపోతే ఏర్పాటు చేసుకోవచ్చు.
2. www.mygov.in పోర్టల్‌లో తొలుత యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వాలి.
3. అనంతరం https://innovate.mygov.in వెబ్‌సైట్‌లో స్వచ్ఛథాన్ 1.0 ఐకాన్‌పై క్లిక్ చేస్తే పోటీ పేజీలోకి తీసుకెళ్తోంది.
4. అక్కడ లాగిన్ టు పార్టిసిపేట్ అనే చోట క్లిక్ చేయాలి. అనంతరం పోటీకి సూచించిన ఆరు క్యాటగిరీల్లో ఏ విభాగంలో పోటీ చేద్దామనుకుంటున్నారో... దానిపై క్లిక్ చేయాలి.
5. అనంతరం వచ్చే పేజీలో ప్రశ్నలకు స్పష్టమైన, ఖచ్చితమైన సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.
6. విజయవంతంగా సబ్‌మిట్ చేస్తే మీ ఇ-మెయిల్‌కు సందేశం వస్తుంది.
7. పోటీకి సంబంధించి ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకైనా swaccha-thon1.mdws@gov.in మెయిల్ ద్వారానే నిర్వహించాల్సి ఉంటుంది.

పోటీకి సంబంధించిన విభాగాలు...

రుతుక్రమ వర్థ్యాల సురక్షిత పారబోత

బాలికా విద్యలో పెంపుదల, రుతుక్రమ సంబంధ ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు రుతుక్రమ సంబంధిత వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతితో ధ్వంసం చేయడం అనే అంశాలకు సంబంధించి వినూత్నమైన పరిష్కారాలను చెప్పాలని 'మిషన్' కోరుతోంది. ప్రస్తుతం రుతుక్రమ సంబంధ వ్యర్థాలను పారబోసేందుకు అనుసరిస్తున్న పాత విధానాల స్థానంలో సాంకేతికత సాయంతో గాలి, నీరు, భూమికి సంబంధించిన ఎలాంటి కాలుష్యం లేకుండా పర్యావరణహితమైన పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఇలాంటి ఆలోచనలను రూపొందించాలని కోరారు.

మరుగుదొడ్ల వినియోగంపై పర్యవేక్షణ

గ్రామీణ స్వచ్ఛభారత్ మిషన్‌లో మరుగుదొడ్ల వినియోగం అనేది అత్యంత కీలకమైన లక్ష్యం. ప్రస్తుతం మరుగుదొడ్ల వినియోగంపై నమూనా ఆధారితమైన గృహ సర్వే (హౌస్‌హోల్డ్ సర్వే) విధానంలో లెక్కకడుతున్నారు. సాంకేతికత వినియోగంతో మరుగుదొడ్ల వినియోగంపై కచ్చితమైన లెక్కలు తెలుసుకునే సదుపాయం ఇంత వరకు లేదు. అలాంటి సాంకేతికత అందుబాటులోకి వస్తే మరింత సమర్థవంతంగా స్వచ్ఛభారత్ మిషన్‌ను ముందుకు తీసుకువెళ్లొచ్చనేది ప్రభుత్వ ఆలోచన. ఈ నేపథ్యంలోనే మరుగుదొడ్ల వినియోగంపై గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతికంగా అనుకూలమైన, సామాజికంగా అంగీకారయోగ్యమైన, వాడుకలో సులభమైన విధానాలను రూపొందించాలని కోరుతోంది.

బ్యాక్టీరియా వ్యర్థాల నిర్వహణ

బ్యాక్టీరియా వ్యర్థాలను త్వరితగతిన నిర్మూలించే విధానాలను దేశంలో ప్రవేశపెట్టాలన్నది ప్రభుత్వ ఆలోచన. సాధారణంగా మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకుల్లో వ్యర్థాలు త్వరగా నిర్మూలన కాకపోవడంతో పలు ప్రాంతాల్లో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో బ్యాక్టీరియా వ్యర్థాలను నిర్మూలించే ఆలోచనలు, సాంకేతికతను రూపొందించాలని స్వచ్ఛభారత్ మిషన్ కోరుకుంటోంది.



నేటి నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష

విశాఖలో 3 కేంద్రాల ఏర్పాటు

- ✦ **కేటాయించిన అభ్యర్థులు:** 1000
- ✦ **పరీక్ష సమయం:** ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ
- ✦ **కేంద్రంలోకి అనుమతించే సమయం:** ఉదయం 9.45 లోపు
- ✦ **మొత్తం పేపర్లు:** 6
- ✦ **బ్లాక్/బ్లూ పెన్ను** మాత్రమే వాడాలి


పరీక్ష నిర్వహణపై అధికారులతో చర్చిస్తున్న డీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఈనెల 17 నుంచి 28 వరకూ జరగనుంది. రోజు విడిచి రోజు జరగనున్న పరీక్ష కోసం జిల్లాలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా రెవెన్యూ అధికారి సి. చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఉదయం తన కార్యాలయంలో ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ పరీక్ష జరగనున్నదని తెలిపారు. పరీక్షకు అభ్యర్థులు పావు గంట ముందుగా అంటే 9.45 గంటలకే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ వెంటే పాన్‌కార్డు/ ఓటరు గుర్తింపు కార్డు/ ఆధార్ వంటివాటిలో ఏదో ఒక ఒరిజినల్ ధ్రువపత్రం తీసుకురావాలని ఆదేశించారు. అభ్యర్థులను నిర్ణీత గడువుకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించబోమని స్పష్టం చేశారు. ఆనందపురం మండలం, గుడిలోవ ఐవోసీ పెట్రోలు బంకు సమీపంలోని ఎ.క్యూ.జె. కళాశాలలో 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, వెయ్యి మంది అభ్యర్థులు హాజరవనున్నట్లు చెప్పారు. పరీక్ష ప్రక్రియను వీడియో ద్వారా చిత్రీకరిస్తామన్నారు. హాలు టిక్కెట్ మినహా ఇతరత్రా మెటీరియల్‌ను అభ్యర్థులు తమ వెంట తీసుకురాకూడదన్నారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. లైజాన్ అధికారులను నియమించామని చెప్పారు. సమీక్షలో పరీక్షల విభాగం పర్యవేక్షకులు పి.వి.రత్నం, ఎపిపిఎస్సి అధికారులు పాల్గొన్నారు.

భూ దస్త్రాల డిజిటిలైజేషన్ మళ్లీ మొదలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: భూ దస్త్రాల డిజిటిలైజేషన్ ప్రక్రియ మళ్లీ మొదలైంది. కొంతకాలం పాటు సాగిన ఈ ప్రక్రియను ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా సర్వేశాఖ నిలిపేసింది. మళ్లీ నిధులు విడుదల కావడంతో ఆ పనులను తిరిగి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎఫ్‌ఎంబి, గ్రామపటాలు, ఎస్‌ఎఫ్‌ఎ కాపీలను డిజిటిలైజేషన్ చేస్తున్నారు. ఇప్పటికే 60 శాతానికిపైగానే పనులు పూర్తయ్యాక మధ్యలో అంతరాయం ఏర్పడింది. తాజాగా మళ్లీ ప్రక్రియను ప్రారంభించామని సర్వేశాఖ సహాయ సంచాలకులు మనిషా త్రిపాఠి తెలిపారు. ఇంతవరకు జరిగిన డిజిటిలైజేషన్ పనులను మూడు రకాలుగా వర్గీకరించామని చెప్పారు. 90 శాతానికిపైగా పూర్తి చేసిన గ్రామాలను 'ఏ' కేటగిరీలో ఉంచామని చెప్పారు. ఇటువంటి గ్రామాలు 1132 వరకు ఉన్నాయన్నారు. వీటి పనులను శతశాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనంతరం రెండో కేటగిరీలో పెట్టిన 60 నుంచి 90 శాతం పూర్తయిన గ్రామాల పనులను చేపడతామన్నారు. 3వ కేటగిరీలో 60 శాతంలోపు పనులు పూర్తి చేసిన గ్రామాలను చేర్చామని చెప్పారు. ఎపి స్పేస్ అప్లికేషన్ సహాయంతో దీన్ని చేస్తున్నామన్నారు.

రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని ఎన్ఎస్టీఎల్ డైరెక్టర్ ఓఆర్ నందగోపన్ అన్నారు. ఎన్ఎస్టీఎల్‌లో బుధవారం సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని, అపోహలు వీడాలని సూచించారు. అనంతరం ఎస్ఎస్ రాజా బ్లడ్‌బ్యాంక్ వైద్యుల ఆధ్వర్యంలో ఎన్ఎస్టీఎల్ ఉద్యోగులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, సిబ్బంది, శాస్త్రవేత్తలు, సివిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నందగోపన్